ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
ఆదివారం,ఫిబ్రవరి,08,2026
పేజీలు : 8

## మున్సిపల్ ఎన్నికల ఖర్చులపై అభ్యర్థులకు అవగాహన సమావేశం

చేవెళ్ల, ఫిబ్రవరి 07(ప్రజాదర్బార్):చేవెళ్ల మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన ఖర్చుల విధి విధానాలపై వివిధ పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల ఖర్చుల వివరాలు సమర్పించుటకు సంబంధించి రెండో సమావేశం ఏర్పాటు చేశారు. అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటీ మున్సిపల్ కమిషనర్ ఎస్. వెంకటేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ (హుజూరా) అబ్దుల్ ఖాదర్, అకౌంట్స్ టీం ఆఫీసర్ కృష్ణయ్య హాజరై అభ్యర్థులకు అవసరమైన సూచనలు,మార్గదర్శకాలు అందించారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేయాలి:కలెక్టర్

నిర్మల్, ఫిబ్రవరి 7 (ప్రజాదర్బార్,ప్రతినిధి)మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై సంబంధిత నోడల్ అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియలో ప్రతి దశ కీలకమని పేర్కొన్న కలెక్టర్, ఎన్నికలు నిష్పక్షపాతంగా, ఎటువంటి అంతరాయాలు లేకుండా జరిగేలా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. పోలింగ్, కౌంటింగ్ సిబ్బందికి సమగ్ర శిక్షణ ఇవ్వాలని, కౌంటింగ్ సిబ్బంది రాండమైజేషన్‌ను ఎన్నికల నిబంధనల ప్రకారం ఖచ్చితం గా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రక్రియలో ఎటువంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్యాలెట్ బాక్సుల రవాణా, బ్యాలెట్ పేపర్ల ముద్రణ, ఎన్నికల సామగ్రి సరఫరా వంటి అంశాల్లో ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ కేంద్రాల్లో నిఘా వ్యవస్థ పటిష్టంగా ఉండాలని, సీసీ కెమెరాలు, వీడియోగ్రఫీ, వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లను ముందుగానే తనిఖీ చేసి సిద్ధం చేయాలని ఆదేశించారు. సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, కౌంటింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు, వారి ప్రతినిధులు, సిబ్బందికి సౌకర్యార్థం హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ నెల 8, 9 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు అన్ని సదుపాయాలు సిద్ధం చేసినట్లు తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నాకళ్యాణి, వివిధ శాఖల నోడల్ అధికారులు భోజన్న, శ్రీనివాస్, శంకర్, రమణ, విష్ణువర్ధన్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సర్వరాజ్, ఈ డి ఎం నదీమ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## డ్రైనేజీ పనులకు తక్షణమే నిధులు మంజూ రు చేయాలి

### కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి



మల్కాజిగిరి, ఫిబ్రవరి7,(ప్రజాదర్బార్): నేరేడ్ మెట్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో డ్రైనేజీ పనులకు తక్షణమే నిధులు మంజూ రు చేయాలని స్థానిక కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి కోరారు. శనివారం ఆమె, హెచ్ఎమ్‌డబ్ల్యూఎస్ ఉ ఎస్‌బి జీహె చ్ఎంసీ మ్యానేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ఐఏ ఎస్ ను కలిసి ప్రతిపాదనలు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉ పేందర్ రెడ్డి మాట్లాడుతూ యాప్రాల్ రామ హౌసింగ్ కాలనీ, సాయికృష్ణ ఫేజ్--2 కాలనీలలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బ ఎదుర్కొంటున్నారని తెలిపారు. మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యు లు ఈటల రాజేందర్ రిఫరెన్స్ లేఖ ఆధా రంగా ఈ రెండు కాలనీలకు సంబంధించిన డ్రైనేజీ పనులకు తక్షణమే నిధులు మంజూ రు చేయాలని కోరారు. అదేవిధంగా, నేరేడ్ మెట్, యాప్రాల్ పరిధిలో ఉన్న పెండింగ్ పనులు, అత్యవసరమైన పనులకు కూడా అవసరమైన నిధులు మంజూరు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఆదిత్య, శ్యామ్, అకారం సాయి, సునంద, సతీష్, జయప్రకాశ్, శుభ మీనన్ తదితరులు పాల్గొన్నారు.



## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

లోకేశ్వరం ఫిబ్రవరి 07 (ప్రజా దర్బార్)గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి తన లక్ష్యమని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. శనివారం లోకేశ్వరం మండల కేంద్రంతోపాటు అబ్దుల్లాపూర్, వట్టోలి,ధర్మోరా, పంచగుడి, మొహాల,గడ్చుందా, రాజూరా, మన్మద్, బాగాపూర్, పొట్పెల్లి, బిలోలి, సాథ్గామ్ తదితర గ్రామాల్లో ప్రభుత్వం నుంచి మంజూరైన మహిళ సమైక్య సంఘ భవన నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పథకాలను ప్రవేశ పెట్టడం జరుగుతుందని అన్నారు. ఈ క్రమంలోనే రూ. 2.8 కోట్ల రూపాయలతో ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో కారు స్పీడ్ పెంచిన బిఆర్ఎస్ పార్టీ

హాలియా,నాగార్జునసాగర్ (ప్రతినిధి) ఫిబ్రవరి 07(ప్రజాదర్బార్):-ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారంలో స్పీడ్ పెంచిన బిఆర్ఎస్ పార్టీ.హాలియా మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 6వ వార్డు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అన్నేపాక శ్రీనివాస్, 7వ వార్డు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చిట్టిపోలు శ్రీనివాసులు గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించి, కేసీఆర్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరిన నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ , మున్సిపాలిటీ ఎన్నికల సమన్వయకర్త తిప్పన విజయ సింహా రెడ్డి.వీరితో పాటు రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవల్లి



విజేందర్ రెడ్డి , రాష్ట్ర నాయకులు రిక్కల ఇంద్రసేనా రెడ్డి , కర్ణ నర్సిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ హాలియా పట్టణ అధ్యక్షుడు వద్దే సతీష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రైబల్ మ్యూజియం సందర్శించిన భాస్కర్ నాయక్

## ఐ కార్ మినిస్టర్ ఆఫ్ అగ్రికల్చర్ న్యూఢిల్లీ బోర్డు మెంబర్ డాక్టర్ భాస్కర్ నాయక్-ఐటీడీఏ పీవో బి రాహుల్ అభినందించిన భాస్కర్ నాయక్.

భద్రాచలం ఆర్ సి. 07 ఫిబ్రవరి 26 ప్రజా దర్బార్ ప్రతినిధి:గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు, పెయింటింగ్ చిత్రాలు పర్యాటకులకు ప్రతిబింబించేలా మరియు ఆకట్టుకునేలా మ్యూజియం రూపకల్పన చేసిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఐ కార్ మినిస్టర్ ఆఫ్ అగ్రికల్చర్ న్యూఢిల్లీ బోర్డు మెంబర్ డాక్టర్ భాస్కర్ నాయక్ అన్నారు. శనివారం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను న్యూఢిల్లీ ఐకార్ బోర్డు మెంబర్ డాక్టర్ భాస్కర్ నాయక్ తన కుటుంబ సభ్యులతో కలిసి భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ట్రైబల్ మ్యూజియంను సందర్శించి మ్యూజియంలో పొందుపరిచిన గిరిజనుల అన్ని కళాఖండాలను క్షుణ్ణంగా తిలకించారు. భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనానికి రావడం జరిగిందని, ఇక్కడ దర్శనీయ స్థలాలు ఏమున్నాయని వాకబ్ చేయగా ఐటీడీఏ ప్రాంగణంలో గిరిజనులకు సంబంధించిన ట్రైబల్ మ్యూజియం ఉందని తెలపడంతో రావడం జరిగిందని, మ్యూజియంలో పొందుపరిచిన గిరిజనుల జీవన విధానాలు మరియు సాంస్కృతి



సాంప్రదాయాలు, పాతకాలపు గిరిజనుల పనిముట్లు పొందుపరిచిన కళాఖండాలు చాలా బాగున్నాయి అని అన్నారు. అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు నేటితరం యువతీ యువకులకు, చిన్నపిల్లలకు తెలిసే విధంగా కళాఖండాలు ఏర్పాటు చేయడంతో పాటు వాటి యొక్క చరిత్రను అర్థమయ్యే విధంగా తెలుగులో మరియు ఇంగ్లీషులో ముద్రించి ప్రదర్శించడం వలన పర్యాటకులకు పూర్తిస్థాయిలో అవగాహన కలుగుతుందని, మ్యూజియంలో మాత్రం గిరిజనులకు సంబంధించిన స్పష్టమైన సమాచారం సందర్శకులకు తెలిసే విధంగా మ్యూజియం నిర్వాహకులు ప్రతి అంశం తెలియజేయడం చాలా బాగుందని అన్నారు. వారు జీవించిన విధానాన్ని చూసి ఆశ్చర్యపోయాము. గిరిజన జీవన శైలిని పరిరక్షించి, దానిని ప్రజలందరికీ అందుబాటులో ఉంచడంలో ఐటీడీఏ పిఓ మరియు అధికారులు తీసుకున్న గొప్ప చొరవ ఇదని, వారి మననులోని భావాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మ్యూజియం నిర్వాహకులు వీరాస్వామి, మాధవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఫిర్యాదులు సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

## - జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ దివాకర టి ఎస్

ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాదర్బార్):2 వ సాధారణ మున్సిపాలిటీ ఎన్నికలు-2026 నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై ఫిర్యాదులు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని ములుగు జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ దివాకర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ములుగు మున్సిపాలిటీకి 1వ సాధారణ ఎన్నికలలో మొత్తం 20 కౌన్సిలర్ స్థానాల ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని,పారదర్శక ఎన్నికల నిర్వహణ కొరకు ఫ్లయింగ్, స్టాటిస్టిక్,వీడియో సర్వేయలెన్స్ బృందాలు



ఎంసిఎంసి, ఎంసిసి,ఇతర ఎన్నికల సంబంధిత పర్యవేక్షణ బృందాలను, ఎన్నికల అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు.ఎన్నికల నేపథ్యంలో ప్రజలను ప్రలోభ పెట్టే నగదు, మద్యం,కానుకల పంపిణీ,ప్రచారం, అక్రమ నగదు రవాణా,ఇతర ప్రభావిత అంశాలపై నిఘా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అంశాలు ఎవరి దృష్టికి వచ్చిన కంట్రోల్ రూం నెంబర్ 18004257109లో ఫిర్యాదు చేయవచ్చని,ఇతర ఎన్నికల సంబంధిత సమాచారం కోసం సంప్రదించవచ్చని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు మోడల్ హౌస్ భూమి పూజ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, పలిమెల మండల కాంప్లెక్స్ బిల్డింగ్ ఆవరణలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ సాయి పవన్, సర్పంచ్ జవాజి పుష్పలత, ఇందిరమ్మ డి ఈ శ్రీకాంత్, హౌసింగ్ ఏఈ సాయి సందీప్, రాజలింగం రెవెన్యూ ఇన్స్పెక్టర్ హాజరయ్యారు. పలిమెల సర్పంచ్ జవాజి పుష్పలత మాట్లాడుతూ, తెలంగాణలో పేద ప్రజలకు సొంతింటి కల కలగానే ఉండేది అయినప్పటికీ తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం వంచిన వెంటనే పేద ప్రజల కోసం తీసుకున్న నిర్ణయం ఇల్లు లేని నిరుపేదలు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చెయ్యాలి అని మంజూరు కావడంతో చాలామంది పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు రావడంతో సొంతింటి కల నెరవేరుతుంది అని చాలామంది పేద ప్రజలు అంటున్నారు అని సర్పంచ్ పుష్పలత అన్నారు.

# అండర్ డ్రైనేజీ పనులకు శ్రీకారం

నందిగామ ఫిబ్రవరి 7 (ప్రజాదర్బార్):- రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం చాకలిదని తండా గ్రామ పంచాయతీలో రూ.30 లక్షలతో అండర్ డ్రైనేజ్, సిసి రోడ్లు, వీధిలైట్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన సర్పంచ్ గబ్రుచౌహాన్. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలకు మేలు చేయాలనే సంకల్పంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముందడుగు వేస్తున్నారని తండాల అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించిఎమ్మెల్యే సహాయ సహకారాలతో మా తండాను అన్ని హంగులతో, మౌలిక సదుపాయాలతో తీర్చిదిద్దామ న్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మూడవత్ రవీందర్ నాయక్, వార్డ్ సభ్యులు పాత్లావత్ శ్రీను, పాత్లావత్ బుజ్జి శంకర్, మూడవత్ శాంతి శ్రీనివాస్, మెగావత్ నాగేష్, మెగావత్ పత్తి శ్రీను, పంచాయతీ కార్యదర్శి రవీందర్, నాయకులు మూడవత్ తులసిరాం, రూప్ సింగ్, లింబ్యా, పాత్లావత్ కిషన్, చందర్, మూడవత్ సోమ్లా,పాత్లావత్ దీప్లా, మూడవత్ సురేష్, మూడవత్ రవీందర్, కారోబార్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడిలో సుపోషణ కార్యక్రమం... సర్పంచ్ తాళ్లూరి స్వప్న



ప్రజా దర్బార్ చింతకాని ఫిబ్రవరి 07....(ప్రతినిధి)చింతకాని మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో... అంగన్వాడి భవనం నందు ఈరోజు సుపోషణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ తాళ్లూరి స్వప్న హాజరై వారు మాట్లాడుతూ.... ప్రతినెల ప్రభుత్వం ఇచ్చే... పాలు,గుడ్లు, పిండి గర్భిణీ స్త్రీలు, బాలింతలు క్రమం తప్పకుండా తీసుకోవాలని పోషక ఆహారమని ప్రతి ఒక్కరూ ఆహారంగా తీసుకోవాలని. గర్భిణీ స్త్రీలు, బాలింతలు ప్రతి నెల క్రమం తప్పకుండా ఇంజక్షన్స్ తీసుకోవాలని తల్లులు, పిల్లలు ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ వి.రేచర్ల రాణి ఏఎన్ఎం రజిని,వార్డు సభ్యులు తన్నీరు రమాదేవి, అంగన్వాడీ టీచర్ కాశీమల వెంకమ్మ, ఆశ వర్కర్ బందెల అరుణ, ఆయా యర్రమల పద్మ, గ్రామ ప్రజలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ప్రచారంలో బిఆర్ఎస్ అభ్యర్థి నమలికొండ లత రాజు.!

హుస్నాబాద్ ఫిబ్రవరి 7 ప్రజాదర్బార్:హుస్నాబాద్ మున్సిపాలిటీలో 8వ వార్డు లోమాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆశీస్సులతో బి ఆర్ ఎస్ బలపరిచిన అభ్యర్థిగా బరిలో దిగిన నమలి కొండ లతా రాజు తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు అధికార పార్టీకి దీటుగా తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ప్రచారంలో భాగంగా శనివారం ఆమె ఇంటింటా తిరుగుతూ బొట్టు పెడుతూ కారు గుర్తుపై మీయొక్క అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా వార్డులో ఉన్న ప్రధాన సమస్యలపై దృష్టి సారించి వార్డుకు అవసరమైన సంక్షేమ పథకాలు కార్యక్రమాలను అందించేందుకు నా వంతు కృషి చేస్తానని ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉండి సేవ చేయడానికి నిత్యం మీ మధ్యలో ఉంటానని ఆమె అన్నారు భారీ ర్యాలీ తీస్తూ ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు.



## ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి, సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్,

ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి,7,ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతం షాపూర్ నగర్ లో సిఐటియు ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీకార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కేంద్ర బిజెపి ప్రభుత్వ అనుకూల కార్మిక సంస్థ బిఎంఎస్ మినహా మిగిలిన కేంద్ర కార్మిక సంఘాలు సమ్మెను బలపరుస్తూ గ్రామీణ బంద్ కు వ్యవసాయ కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా సన్నద్ధమవుతున్నాయని కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల ప్రభుత్వం విధానాలపై కార్మిక వర్గం తిరుగుబాటు ప్రారంభమైందని మారుతున్న పరిస్థితుల కనుగుణంగా కార్మికులకు భద్రత కల్పించేలా కార్మిక చట్టాలలో 9మార్పులు చేయాలని చాలా కాలంగా కేంద్ర కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయని దీనికి విరుద్ధంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వీటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని కొత్త చట్టాలలో ఎనిమిది గంటలకు



మించి పని చేయించుకునే దానికి అనుమతి ఇచ్చే విధంగా ఎట్టి చాకిరి చేసే బానిసలుగా కార్మికులను తయారు చేయడమే ఈ కొత్త చట్టాల లక్ష్యమని ఇవన్నీ కార్పొరేట్ సంస్థలకు పెద్దపెద్ద పారిశ్రామికవేత్తలకు అడ్డగోలు లాభాలు పెంచుకోవడానికి చట్టం చేయడమేనని అందుకే కేంద్ర కార్మిక సంఘాలు వివిధ జాతీయ ఫెడరేషన్లు రైతు సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘాలు సంయుక్తంగా ఈ విధానాలను మార్చుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిద్ధ అయ్యాయని ఇది కేవలం కార్మికులు ఉద్యోగులు రైతులకు మాత్రమే పరిమితం కాదు మొత్తం దేశ ప్రజల ప్రయోజనాల రక్షణ కోసం జరుగుతున్న సమ్మె అని ఈ సమ్మెలో జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న కార్మికులు అధిక సంఖ్యలో సమ్మెలో పాల్గొని కొత్త చట్టాలను రద్దు చేసేదాకా పోరాడాలని అన్నారు ఈ కార్యక్రమంలో, సిఐటియు నాయకులు కే శీను నర్సింలు ఆంజనేయులు సురేష్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు,

## సిఎంపిఎఫ్ నిబంధనతో నిలిచిన నర్సరీ టెండర్లు సింగరేణి యాజమాన్యానికి కాంట్రాక్టర్ల సంఘం వినతి

మందమర్రి, ఫిబ్రవరి07(ప్రజాదర్బార్)సింగరేణి ఫారెస్ట్రీ విభాగం మందమర్రి నర్సరీ పనుల కోసం పిలిచిన టెండర్లలో సిఎంపిఎఫ్ నిబంధన అడ్డంకిగా మారిందని, దీనిని యాజమాన్యమే భరిస్తే టెండర్లలో పాల్గొంటామని కాంట్రాక్టర్ల సంఘం నాయకులు స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్‌ను కలిసి కాంట్రాక్టర్ల సంఘం ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సరీ పనుల్లో పనిచేసే కార్మికులకు సిఎంపిఎఫ్ కాంట్రాక్టర్లే చెల్లించాలనే నిబంధన కారణంగా ఎవరూ టెండర్లు వేయడం లేదని తెలిపారు. ఇప్పటికే పలుమార్లు టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో యాజమాన్యం చర్చలకు పిలిచినట్లు



పేర్కొన్నారు. ఈ నిబంధన వల్ల తమకు ఆర్థికంగా నష్టం కలుగుతుందని, సిఎంపిఎఫ్ మొత్తాన్ని యాజమాన్యమే చెల్లిస్తే తాము నర్సరీ టెండర్లలో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నామని విన్నవించారు. ఈ సమస్యను పరిష్కరించి నర్సరీ పనులు సజావుగా సాగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్రీ కాంట్రాక్టర్ల సంఘం ప్రెసిడెంట్ విజయ్, కార్యదర్శి సదానందం, ముఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## కొంపల్లిలో ఓలా, ఉబర్, రాపిడో టాక్సీ డ్రైవర్ ల నిరసనకు సిఐటియు సంపూర్ణ మద్దతు.

ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి,7,కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లిలో ఓలా, ఉబర్, రాపిడో, టాక్సీ డ్రైవర్లు చేస్తున్న సమ్మెకు దుండిగల్ మండల సిఐటియు కార్యదర్శి బొడిగే లింగ స్వామి సంపూర్ణ మద్దతు ప్రకటించారు, ఈ కార్యక్రమంలో ఓలా, ఉబర్ , రాపిడో టాక్సీ డ్రైవర్లకు కనీస ధర చెల్లించడంలో ఆయా సంస్థలు మోసపూరితమైన కుట్ర చేస్తున్నాయని, ప్రజల దగ్గర నుండి ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నా ప్రతీ రోజు ఎండా, వాన, చలి అని కూడా చూడకుండా రేయింబవళ్ళు కష్టపడి వాహనాలు నడిపిస్తున్న డ్రైవర్లు కనీసం వాహనాల ఈఎంఐ లు కూడా చెల్లించలేని స్థితిలో ఉన్నారని, కుటుంబాలు గడవక వేరే మార్గం లేక వాహన దారులు నిత్యం శ్రమ పడుతున్నా కనీస ఆదాయం కూడా రాక వాహనాలు నడపలేక, అమ్ముకోలేక, అయోమయ పరిస్థితి ఏర్పడిందని, కార్పొరేట్ సంస్థల కుట్రల వల్ల రాష్ట్రంలో ఎంతోమంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నా, ప్రభుత్వం తమకు పట్టనట్టు, వ్యవహరించడం సరికాదని, తెలంగాణ రాష్ట్రంలో ఈ ఓలా, ఉబర్, రాపిడో వంటి అప్లికేషన్లు అన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక అప్లికేషన్ ఏర్పాటు చేసి ఈ అన్నీ యాప్ లను నియంత్రించి ఈ వేదికగా ఉపాధి పొందుతున్న ఓలా, ఉబర్, రాపిడో టాక్సీ డ్రైవర్ లకు రేట్ కార్డులను ఏర్పాటుచేసి కనీస ఛార్జీలు లభించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా ఈ నెల 12వ తేదీన లేబర్ కోడ్లను రద్దు చేయాలని కార్మికుల హక్కులని కాపాడాలని జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో,నగరంలో వివిధ ప్రాంతాలకు చెందిన టాక్సీ డ్రైవర్లు పాల్గొన్నారు.



# కోరుట్ల మెట్పల్లి పట్టణ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్







జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 07 (ప్రజాదర్బార్ )రాష్ట్రంలోని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానంలో గెలిచి క్లీన్ చీట్ చేస్తుందని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా జగిత్యాల జిల్లా కోరుట్ల మెట్పల్లి మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడికి వెళ్లినా కాంగ్రెస్ పార్టీ కి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రెండున్నర సంవత్సరాల పాలనలో సంపూర్ణంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అందుతున్నాయని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. మున్సిపాలిటీలను మునిసిపల్ కార్పొరేషన్ లలో 2 సంవత్సరాలలో అనేక మౌలిక సదుపాయాల ఏర్పాటు చేశామని రానున్న 3 సంవత్సరాలలో ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పట్టణీకరణ జరుగుతున్న నేపథ్యంలో వేలాది కోట్ల రూపాయలతో విద్య, వైద్యం, డ్రైనేజీలు, రోడ్లు లాంటి సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ఈ మధ్యకాలంలో అనేక పట్టణాలకు పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కరికి ఆరు కిలోల సన్న బియ్యం ఇవ్వడమే కాకుండా 40 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. బీసీలకు న్యాయం చేసే విధంగా కులగణన చేసింది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేన్నారు. కాంగ్రెస్ పార్టీ మహాసముద్రం లాంటిదని రెబల్స్ వల్ల కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి నష్టం లేదని స్పష్టం చేశారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 12 సంవత్సరాలలో నిధులు ఇచ్చే విషయంలో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని మండిపడ్డారు. 2014లో పాసైన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ బిల్లులోని ఉన్న హామీలను కూడా ఇప్పటికి నెరవేర్చలేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ వరంగల్ మాజీ మేయర్ గుండు సుధారాణి కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నందయ్య, పోటీ చేస్తున్న అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## జగన్నాధపురంలో ఉచిత ప్రథమ చికిత్స శిబిరం నిర్వహణ

మునగాల, ఫిబ్రవరి 07 (ప్రజాదర్బార్)మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా జగన్నాధపురం గ్రామానికి చెందిన గడ్డం నాగలింగమ్మ, లక్ష్మయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు గడ్డం వెంకటేశ్వర్లు-కళావతి ఆధ్వర్యంలో ఉచిత ప్రథమ చికిత్స శిబిరాన్ని శనివారం సర్పంచి యమునా లింగరాజు ఉపసర్పంచ్ వర్ధనాల మల్లికార్జున్ లు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ యమున లింగరాజు మాట్లాడుతూ, గ్రామ ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని వైద్య సేవలు పొందాలని కోరారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను గ్రామంలో ఉన్న పెద్దలు విద్యావంతులు మన ఊరు బాబు కోసం భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ శిబిరం గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని పాల్గొన్నవారు సంతోషం వ్యక్తం చేశారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అనంతరం వైద్యులు రక్తపోటు, షుగర్, సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే ఖాదర్, గౌస్, నాగుల్ మీరా, భాస్కర్, నరేష్, ఎల్లావుల మల్లయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ పేదలకు ఉపాధి పనులు కల్పించాలి ఐదో వార్డులో సిపిఎం ఇంటింటా ప్రచారం

మరిపెడ ప్రజా దర్బార్ ఫిబ్రవరి 7:- మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో నివసిస్తున్న పేదలకు కేరళ తరహాలో ఉపాధి పనులు కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శిక సభ్యులు అలవాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఐదో వార్డులో సిపిఎం అభ్యర్థి అలవాల మహేష్ తరపున ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలురు వ్యాపారస్తులను గిరిజనులను ఇంటి వద్దకుకు వెళ్లి ఓటును అభ్యర్థించారు. అనంతరం వీరయ్య మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో 15 వార్డులలో ఉన్న పేదలకు ఉపాధి పనులు లేక సతమతమవుతున్న బిఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వాలు పట్టించుకోకుండా వారిని గాలికి వదిలేసినట్లు వీరయ్య మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో జి రాంజీ నల్ల చట్టాన్ని తీసుకొచ్చిందని, దాంతోపాటు నాలుగు లేబర్ కోడ్ లు తీసుకువచ్చిందని దీంతో



కార్మికులకు కార్మిక చట్టాలకు సామాజిక న్యాయానికి భంగం కలిగే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలోనే ఈనెల 12న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేస్తూనే ఇదే సందర్భంగా జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికలలో సిపిఎం పార్టీ బలపరుస్తున్న అభ్యర్థుల సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్, మండల కమిటీ సభ్యులు కందాల రమేష్, అభ్యర్థులు అలవాల మహేష్, అలవాల ఏకమ్మ, శైలజ, నాయకులు ఎల్లయ్య, షరీఫ్ తదితరులు ఉన్నారు.

# అక్రిడేషన్ కార్డుల జారీకి ఆన్లైన్ దరఖాస్తులు ఆహ్వానం జిల్లా కలెక్టర్

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7 (ప్రజాదర్బార్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిబంధనల ప్రకారంగా సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026--28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఫిబ్రవరి 9వ తేదీ నుంచి ఆన్లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రెడిటేషన్ కమిటీ చైర్మన్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్ తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఫిబ్రవరి 28తో ముగియనున్నందున అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను (ఓరిజినల్) జిల్లా పౌరసంబంధాలఅధికారికార్యాలయంలోసమర్పించాలన్నారు.మీడియా యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి క వెబ్ సైట్ http://ipr.telangana.gov.in ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు. జిల్లా స్థాయిలో ఆన్ లైన్ దరఖాస్తులను ఫిబ్రవరి 9 నుండి సమర్పించాలని, అర్హులైన జర్నలిస్టులుఈఅవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు.



# మైలురాయి దాటుతున్న శివభక్తులు

**- శ్రీశైలానికి పాదయాత్రలి లితిమ్మరెడ్డిగూడ, లక్ష్మారావుగూడ, ఎంకమ్మగూడలియువకులు.- గ్రామ మాజీ సర్పంచ్,ఎంపిటిసి కురుమ సంఘం మండల అధ్యక్షుడు మద్దూరి పాండు,సర్పంచ్ గుత్తి చెన్నయ్య, సర్పంచ్ శివకుమార్**

షాబాద్, ఫిబ్రవరి 7 (ప్రజాదర్బార్):-శ్రీశైల మహాక్షేత్రానికి పాదయాత్రగా బయలుదేరిన శివభక్తులు మైలురాయిని దాటి ముందుకు సాగుతున్నారు. తిమ్మరెడ్డిగూడ, లక్ష్మారావుగూడ, ఎంకమ్మగూడ గ్రామాలకు చెందిన యువకులు పెద్ద ఎత్తున శివదీక్ష స్వీకరించి భక్తిశ్రద్ధతో ఈ పాదయాత్రలో పాల్గొన్నారు.పాదయాత్ర సందర్భంగా భక్తుల భద్రతకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. మార్గమధ్యంలో స్వచ్ఛంద సేవకులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు. గ్రామస్థులు నీళ్లు, అల్పాహారం, పండ్లు పంపిణీ చేస్తూ విశేష సహకారం అందించారు. శివనామస్మరణ, "హర హర మహాదేవ" నినాదాలతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. ఎక్కడ చూసినా భక్తిశ్రద్ధతో నిండిన వాతావరణం నెలకొంది.పాదయాత్ర ప్రారంభానికి ముందు గ్రామ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, రుద్రాభిషేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం శివదీక్ష స్వీకరించిన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అర్చకులు శివదీక్ష ప్రాముఖ్యతను, శివతత్వాన్ని వివరిస్తూ భక్తులకు ఆశీర్వచనాలు అందించారు. యువ భక్తులతో పాటు వృద్ధులు, మహిళలు కూడా భక్తిశ్రద్ధతో పాల్గొనడం విశేషంగా కనిపించింది. ఈ కార్యక్రమానికి యంగ్ డైనమిక్ లీడర్ మాజీఎంపిటిసి, సర్పంచ్ కురుమ సంఘం అధ్యక్షుడు మద్దూరి పాండు, గ్రామ సర్పంచ్ గుత్తి చెన్నయ్య,



లక్ష్మారావుగూడ సర్పంచ్ శ్రీరంగాపురం కుమార్ తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు శ్రీశైలం, వెంకటేష్ , నరసింహులు, చంద్రయ్య, రాజ్ కుమార్ తదితరులుహాజరై భక్తులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని, యువతను సన్మార్గంలో నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.మూడు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున వచ్చిన యువ శివభక్తులు శివదీక్షతో, శివనామస్మరణతో మహాదేవుని దర్శించుకునేందుకు అపార ఉత్సాహంతో పాదయాత్ర కొనసాగిస్తున్నారు. మార్గమంతా భజనలు, శివస్తోత్రాలు ఆలపిస్తూ ముందుకు సాగడం భక్తుల ఆధ్యాత్మిక తపనకు నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు.అంతేకాకుండా, పాదయాత్ర ముగింపు సందర్భంగా ప్రత్యేక మహా హారతి కార్యక్రమం నిర్వహించి భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పాదయాత్ర తమ జీవితాల్లో శాంతి, ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపిందని పలువురు భక్తులు తమ అనుభూతులను పంచుకున్నారు.భవిష్యత్తులో ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా ఇదే విధంగా శివ పాదయాత్రను మరింత విస్తృతంగా, ఘనంగా నిర్వహించాలని నిర్వాహకులు నిర్ణయించారు. ఈ పాదయాత్ర భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించి, శివభక్తి భావాన్ని మరింత బలపరిచిందని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## అంబేద్కర్ రమాబాయి మహిళలకు ఆదర్శం,



ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి,7, జగద్గిరిగుట్ట రోడా మేస్త్రి నగర్ మగ్దుమ్ నగర్ లో మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ పార్టీ కార్యాలయంలో రమాబాయి అంబేద్కర్ 128జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్, రాష్ట్రీయ దళిత సేన జాతీయ ప్రధాన కార్యదర్శి వై బాల రాజు, రాష్ట్రీయ దళిత సేన జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అవి జె జెమ్స్ పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ రమాబాయి అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ సతీమణి ఆనాడు బాల్య వివాహం చేసుకున్న అంబేద్కర్ ని చదువుల కోసం అమెరికా వెళ్ళిన చదువులకు సహకరించిన గొప్ప వ్యక్తి రమాబాయి అంబేద్కర్ అని అన్నారు భారత రాజ్యాంగం నిర్మాణ సమయంలో అంబేద్కర్ కు అన్ని రకాలుగా సహకరించి మహిళలకు ఆదర్శంగా నిలబడి ఉన్నారని వారి సమాజ సేవ దృక్పథం నేటి తరం మరువలేమని అంబేద్కర్ రమాబాయి వారి త్యాగాలు మహిళలకు ఆదర్శమని మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ నాయకురాలు గూడవరమ్మ అన్నారు ఈ కార్యక్రమంలో,రేవంత్ రెడ్డి యువసేన సాయి ప్రవీణ్ గౌడ్, మహిళా నాయకులు సుశీల, తిరుపతమ్మ,సత్య లక్ష్మి, శాంతాబాయి, కాంగ్రెస్ నాయకులు యాదగిరి, మైనార్టీ నాయకులు ఏం ఏ హమీద్, తదితరులు పాల్గొన్నారు,

## గెలిపించండి.. అన్నికష్టాలు తీరుస్తా..!

వికారాబాద్ జిల్లాప్రతినిధి,ఫిబ్రవరి07(ప్రజాదర్బార్) వికారాబాద్ పట్టణం 34వ వార్డు కౌన్సిలర్గా గెలిపిస్తే వార్డులోని అన్ని కాలనీల కష్టాలు తీరుస్తానని బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి మ్యాడం లక్ష్మీ అన్నారు.శనివారం వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మద్దతు దారులు ఆమె గెలుపుకోసం ముమ్మర ప్రచారం చేస్తున్నారు. ఇంటింటికి తిరుగుతు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్నారు.ఈ సందర్భంగా అభ్యర్థి మ్యాడం లక్ష్మీ మాట్లాడుతూ... అందరికి అందుబాటులో ఉంటానని తెలిపారు. అందరి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అంతేకాకుండా ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి సహకారంతో వార్డు అభివృద్ధికి నిధులు తీసుకవచ్చి.. రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం వంటి పనులు చేపడుతామని అన్నారు. వార్డులో ప్రజలకు కష్టాలు లేకుండా బాధ్యతగా పనిచేస్తానని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ గెలుపుకు కోసం కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్నారు.కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలి. ఎమ్మెల్యే గండ్ర.



భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి ఫిబ్రవరి 7.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, ప్రజలు అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు.చెల్పూర్ శివారులోని రామప్ప కాలనీ ముందు సీఎం బహిరంగ సభ శనివారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదివారం మధ్యాహ్నం నియోజకవర్గానికి సీఎం రేవంత్ రెడ్డి రానున్నాడని మొదటరూ.12.15 కోట్ల తో శ్రీ కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణ పనులు పూర్తనందున శంకుస్థాపనలు చేసి అనంతరం బహిరంగ సభ స్తలికి చేరుకుంటారని పేర్కొన్నారు. బహిరంగ సభకు నియోజకవర్గంలోని సుమారు 50 వేల మంది హాజరవుతారని అన్నారు. అలాగే సీఎం వెంట జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు ముఖ్య నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు. ప్రజా ప్రజా పాలన ప్రగతి పాట కార్యక్రమంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని భూపాలపల్లికి మరి అభివృద్ధి నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. అంతేకాక ప్రజాపాలనలో భూపాలపల్లి ఎంతో అభివృద్ధి చెందిందని ప్రజలు అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఎన్నికల అబ్జర్వర్ ఎర్రబెల్లి వరదరాజేశ్వరరావు ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు ఆర్ఎన్ఆర్ సత్యనారాయణ రెడ్డి, నియోజకవర్గంలోని మండల అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# మల వ్యర్థాలు బహిరంగండంప్‌గా డంప్ చేస్తే క్రిమినల్ కేసులు

**- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ - శానిటేషన్, ఇంజనీరింగ్, హార్టికల్చర్ అధికారులతో సమావేశం- కంపోస్ట్ ఎరువు విక్రయానికి పార్క్ లలో స్టాళ్ల ఏర్పాటు- సెప్టిక్ ట్యాంక్ ల క్లీనింగ్ పై ఆస్కీ వాలంటీర్ ల ద్వారా అవగాహన కార్యక్రమాలు- వాహన మరమత్తుల పురోగతి కోసం ప్రతి సోమవారం సమావేశం.....**



వరంగల్ ప్రజాదర్బార్ ఫిబ్రవరి 7:మల వ్యర్థాలు బహిరంగం గా డంప్ చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసేలా చూడాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ శానిటేషన్ అధికారులను ఆదేశించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో వివిధ విభాగాల అధికారులు, సానిటరీ ఇన్స్పెక్టర్ లు, ఆస్కి ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొని సమర్థవంతం గా నిర్వహించుటకు కమిషనర్ తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ డివిజన్ ల వారిగా చెత్త తరలింపు వాహ నాల మరమత్తుల సమాచారాన్ని అడిగి తెలుసుకొని స్వచ్ఛ ఆటో లు రోబో వాహనాల రిపేర్ల ను వేగవంతం గా పూర్తి చేయాలన్నారు.నిరంతరం వాహనాల రిపేర్లకు గురవుతున్నాయని అందుకు గల ప్రధాన కారణాలను అధికారులు విశ్లేషించాలన్నారు. ఐసిసిసి లో చెత్త తరలింపు వాహనాల సంబంధ అప్ ను ఎప్పటికపుడుఅప్డేట్ చేయాలని (నవీకరించాలని),ఇంజ నీరింగ్, శానిటేషన్ ఉన్నతాధికారులు సానిటరీ ఇన్స్పెక్టర్ లతో ప్రతి సోమవారం సమావేశం ఏర్పాటు చేసుకొని వాహన మరమ్మత్తుల పై చర్చించి వేగం గా మరమత్తులు పూర్తి చేయాలని, పోతన ట్రాన్స్ ఫర్ స్టేషన్ లో చెత్త ను వేసే, తీసుకెళ్లే వాహనాల నిరీక్షణ (వెయిటింగ్) సమయం తగ్గించేలా చూడాలని,అక్రమం గా మల వ్యర్థాలను బయట డంప్ చేసే సెప్టిక్ ట్యాంక్ వాహన యజమానుల లపై చట్టప్రకారం క్రిమినల్ కేసు లు నమోదు చేసేలా చూడాలని, ముఖ్యం గా సెలవు రోజుల్లో సానిటరీ ఇన్స్పెక్టర్ లు ప్రత్యేక దృష్టి సారించి రెడ్ హ్యాండ్ గా పట్టుకొని క్రిమినల్ కేసు లు నమోదు చేసేలా చూడాలని కమిషనర్ అన్నారు. ఆస్కీ తరపున ఫిబ్రవరి నుండి మార్చి వరకు స్లడ్జింగ్,డీ స్లడ్జింగ్ ప్రక్రియ పై ఆస్కీ వాలంటీర్లు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని ఇందుకోసం అధికారులు సమన్వయం తో పనిచేయాలని, నగరం లోని వివిధ కాలనీ అసోసి యేషన్ లు పాఠశాలలు విద్య సంస్థల లలో అవగాహన కలిగిస్తారని, ప్రతి రోజు ఎఫ్ ఎస్ టి పి కి కనీసం 70 – 80 ట్యాంకర్ల మల వ్యర్థాలు చేరుకోవాలని,ఎఫ్ ఎస్ టి పి లో మల వ్యర్థాలు డంప్ అయ్యాక మాత్రమే సెప్టిక్ ట్యాంకర్ యాజమాన్యాలకు చెల్లింపులు జరిగేలా చూడడం ద్వారా అక్రమ మల వ్యర్థాల డంపింగ్ నివారించబడుతుందని, ఇందుకోసం శానిటేషన్ అధికారులు పూర్తి సహకారం అందించాలని, అపార్ట్మెంట్ అసోసియేషన్ వారితో సమావేశాలు నిర్వహించి సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ పై అవగాహన కలిగించాలని, 3 సం.లు నిండిన సెప్టిక్ ట్యాంక్ ల క్లీనింగ్ లక్ష్యం గా రాబోవు రెండు నెలలు అవిశ్రాంతం గా పని చేయాలని, షెడ్యూల్ డీ స్లడ్జింగ్ లో భాగం గా దీర్ఘ కాలం సెప్టిక్ ట్యాంక్ క్లీన్ కాకపోతే అట్టి మకిలి (మల) జలం లీకేజీ వల్ల భూగర్భ జలాలు కలుషితం అవుతాయని తద్వారా స్థానికులకు అనేక రకాల అనారోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతాయని,సెప్టిక్ ట్యాంక్ లను శుభ్రం చేయడానికి ప్రభుత్వ సంస్థలు పాఠశాల పై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆస్కీ వాలంటీర్ లకు డివిజన్ లను కేటాయించి డీ స్లడ్జింగ్ జరిగేలా చూడాలని నూతన సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ (ఎస్ డబ్ల్యూ ఎం)విధి విధానాల పై జవాన్ లకు అవగాహన కలిగించాలని,నగరం లో తయారైన కంపోస్ట్ ఎరువును రైతులకు విక్రయించేలా చర్యలు చేపట్టాలని ఇందుకోసం క్యూ ఆర్ కోడ్ తో కూడిన నెంబర్ ను ఏర్పాటు చేసి విక్రయాలు జరపాలని నగరం లోని వివిధ పార్క్ లలో కంపోస్ట్ ఎరువు విక్రయానికి స్టాల్ లు ఏర్పాటు చేసి వాచ్ మెన్ ద్వారా అమ్మకాలు సాగించాలని, తద్వారా వచ్చిన ఆదాయాన్ని ట్రెజరీ లో జమ చేయాలన్నారు.కోకో పిట్ యూనిట్ లో నిల్వ ఉన్న ఉత్పత్తులను విక్రయించాలని, నర్సరీ లకు కొబ్బరి పీచు వాడాలని స్థానికం గా సేల్ కౌంటర్ ఏర్పాటు చేసి విక్రయాలు జరపాలని, కోకో పిట్ విక్రయాలకు సంబంధించి విస్తృత ప్రచారం కల్పించా లని,కొత్త యంత్రాన్ని కొనుగోలు చేసి పీచు ను కంప్రెస్ చేసి ఉప ఉత్పత్తులను తయారు చేయడం వల్ల తక్కువ స్థలం వినియోగం అవుతుందని, సర్కిల్ కార్యాలయాల్లో ఆర్ ఆర్ ఆర్ సెంటర్ లు ఏర్పాటు చేయడం జరిగిందని పనికి రాని వస్తువులను అందజేసేలా చూడాలని, నగర వ్యాప్తం గా వివిధ డివిజన్ లలో గార్బేజి వార్నేబుల్ పాయింట్ (జీ వి బి)లలో ముగ్గులు వేయడం, కుర్చీల ఏర్పాటు చేస్తూ ప్రతి జీ వి బి ప్రాంతం లో చెత్త వేయ కుండా చూడాలని, స్థానికుల సహకారం తో వాటిని నిర్వహించేలా చూడాలని ,స్వచ్ఛ షహర్ జోడి లో భాగం గా ఇతర మున్సిపల్ కార్పొరేషన్ లలో వారు చేస్తున్న విధానాలను అధ్యయనం చేయడం బల్దియా నిర్వహిస్తున్న విధానాలను వారికి తెలియజేయడం ద్వారా స్వచ్ఛ సర్వేక్షణ్ లో మార్కులు పొందవచ్చునని, స్వచ్ఛతా అప్ అత్యంత ప్రాధాన్యత అంశమని శానిటేషన్ కు చెందిన సమస్య పరిష్కారం తర్వాత అట్టి ఫోటోలను అప్ లో నమోదు చేయడం ద్వారా స్వచ్ఛ సర్వేక్షణ్ లో మార్కులు లభిస్తాయని, శానిటేషన్ జవాన్ లకు శాని టేషన్ సంబంధ అంశాల పై ఆవగహన కోసం 9 రకాల అంశాలతో కూడిన ప్రోఫార్మా (ప్రశ్నావళి) సిద్ధం చేయడం జరిగిందని ప్రతి రోజు వాటికి ఖచ్చితం గా సమాధానాలు ఇవ్వాలని,ట్రేడ్ లైసెన్స్ వసూళ్ల లో పురోగతి కనిపించాలని సానిటరీ ఇన్స్పెక్టర్ ల వారిగా వసూళ్ల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి సి హెచ్ ఓ రమేష్ ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ లు మహేందర్ మాధవి లత డి ఈ లు రాజ్ కుమార్ సంతోష్ కుమార్ ఆస్కి ప్రతినిధి రాజ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## తాటి వెంకటేశ్వర్లు ని కలిసిన ఉప సర్పంచ్



అన్నపురెడ్డిపల్లి ఫిబ్రవరి 7 ( ప్రజాదర్బార్ )మాజీ ట్రైకార్ చైర్మన్,అశ్వారావుపేట మాజీ శాసన సభ్యులు తాటి వెంకటేశ్వర్లును అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలో అబ్బుగూడెం గ్రామ ఉప సర్పంచ్ కర్రి వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షుడు కొత్తూరు వెంకటేశ్వరరావు, కార్యకర్తలు, దమ్మపేటలో తాటి వెంకటేశ్వర్ల స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పలు రాజకీయ అంశాలపై చర్చించినట్లు తెలిపారు. అన్నపురెడ్డిపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీ బలంగా ఉంది అని రానున్న ఎన్నికల్లో ఎక్కడ పోటీ చేసిన బిఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధిస్తారు అని ఆయనికి వివరించారు. పార్టీ మనుగడ కోసం మండలంలో పర్యటించి కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసి కార్యాకర్తలకు అండగా ఉండాలని కోరారు. గ్రామ పంచాయితీ ఎన్నికల సమయంలో తాను విజయం సాధిస్తే గ్రామంలో నీటి సమస్య కోసం సొంత ఖర్చులుతో బోరు వేయిస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన వెంటనే సొంత నిధులతో గ్రామం కోసం బోరు వేయడంతో ఉప సర్పంచ్ కర్రి వెంకటేశ్వర్లు ను ఆయన అభినందిం చారు. రానున్న కాలంలో రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది అని గ్రామ అభివృద్ధికి ఎప్పుడూ తోడు ఉంటాను అని త్వరలోనే గ్రామానికి వస్తానని అన్నారు. నూతనంగా ఉప సర్పంచ్ గా విజయం సాధించిన ఆయన్ని అభినందించారు.

## న్యాయ శాఖ ద్వారనే ప్రజలకు చట్టపరమైన సేవలు

నెక్కొండ ప్రజాదర్బార్ ఫిబ్రవరి7 నెక్కొండ మండలం లోని అజ్మీర మాంగ్య తండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో న్యాయ శాఖ అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ప్రజలకు చట్టపరమైన సహాయక సేవలను అందించడానికి ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయ శాఖ అధికారిణి వి.బి. నిర్మలా గీతాంబ. మాట్లాడుతు ప్రజలకు అత్యవసర సమయంలో న్యాయ శాఖ అండగా నిలుస్తుం దని, ప్రజల సౌకర్యార్థం కోసమే మంగ్య తండాలో లీగల్ సెల్ అథారిటీ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. వారితో పాటు లీగల్ సెల్ అథారిటీ సెక్రటరీ ఎం. సాయికుమార్, గ్రామ సర్పంచ్ మాలోతు వెంకట్, ఎస్సై మహేందర్, డిప్యూటీ తహసీల్దార్ పల్లకొండ రవి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ హంస నరేందర్, పంచాయతీ కార్యదర్శి రంజిత్ కుమార్, రాములు, గ్రామ పరిపాలన అధికారి రాజేంద్రప్రసాద్, ఉప సర్పంచ్ సుమన్, వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు ఉన్నారు.




## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిపించాలి:ఎమ్మెల్యే గండ్ర.

భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి ఫిబ్రవరి 7.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారంభూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 5, 6 వార్డులు క్రిష్ణకాలనీ, యాదవ కాలనీ లల్లో సీపీఐ మరియు సీపీఐ(యం) పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు గంగసరం శ్రీనివాస్, ఉడుత సరోజన – రాయమల్లు ల గెలుపు కొరకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జీ ఎర్రబెల్లి వరదరాజేశ్వర్ రావు, సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజుకుమార్, సీపీఐ(యం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు, ముఖ్య నాయకులు మరియు ఆయా వార్డుల ఎన్నికల ఇంచార్జీ లతో కలిసి ఎన్నికల ప్రచారంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీ లల్లో ఏర్పాటు చేసిన పబ్లిక్ కార్నర్ మీటింగ్ లలో ఎమ్మెల్యే మాట్లాడారు.



# ఆశీర్వదించండి 24 గంటలు మీ సేవకుడిగా ఉంటా

## - ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతా - 42వార్డు కౌన్సిలర్ అభ్యర్థి నిమ్మల నాగరాజు

జగిత్యాల,ఫిబ్రవరి 07,(ప్రజాదర్బార్) జగిత్యాల పట్టణంలోని 42వ వార్డు కౌన్సిలర్ గా తనకు అవకాశం కల్పిస్తే వార్డును అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని బీజేపీ పార్టీ జగిత్యాల మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థి నిమ్మల నాగరాజు ధీమా వ్యక్తం చేశారు. శనివారం రోజున వార్డులో మహిళలు, యువత, వివిధ సంఘాల నాయకులతో కలిసి బిజేపి అభ్యర్థి నిమ్మల నాగరాజు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వార్డులోని అనేకమంది ప్రజలు పాల్గొని నాగరాజు కు వార్డులోని ప్రజలందరూ మద్దతు ఉంటాదని తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు ఇంటింటా తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారం సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వార్డులోని ప్రతి కాలనీలో సి.సి. రోడ్లు, మురికి కాలువల నిర్మాణం



చేపట్టడంతో పాటు,అర్హులైన వారికి పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు అందేలా చూస్తాను అని అన్నారు. వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. పదవి కోసం కాకుండా, మీ ఇంటి బిడ్డగా సేవ చేసేందుకు నిరంతరం పాటుపడతానని ఆమె పేర్కొన్నారు. ఇళ్ల వద్దకు వచ్చిన నాగరాజు ఓటర్లు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ పదివేల ఆర్థిక సాయం

బూర్గంపాడు ప్రజాదర్బార్ ఫిబ్రవరి07భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,బూర్గంపహాడ్ మండలం మోరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇదే గ్రామానికి చెందిన పుట్టి చిన్న నరసింహారావు, వయస్సు 35 సం,,కు రూ 10,000/ – ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఇతనికి భార్య శ్రీలత,ఒక బాబు,పాప మరియు వృద్ధురాలైన తల్లి చిట్టెమ్మ వున్నారు. నిరుపేద కుటుంబం కావడంతో తాపీ పని చేస్తూ కుటుంబానికి ఆసరాగా ఉండేవాడు. తెలిసిన వారి ద్వారా హైదరాబాద్ కు తాపీ పని కోసం వెళ్ళాడు. పది రోజుల క్రితం పని ముగించుకొని ఆటోలో వస్తున్నా క్రమంలో మరొక ఆటో డీ కొట్టడంతో రెండు కాళ్ళు పూర్తిగా విరగడం జరిగింది. అక్కడే వైద్యం చేయించే స్థోమత లేక ఇంటికి తీసుకు వచ్చి భద్రాచలం లోని ప్రయివేట్ హాస్పిటల్ కు తీసుకు వెళ్లడం జరిగింది. అక్కడ వైద్యులు ఆరోగ్య శ్రీ క్రింద ఆపరేషన్ చేయించడం జరిగింది. ఇతను



మంచానికే పరిమితం కావడంతో పిల్లల చదువులకు,వైద్య ఖర్చులకు కూడా ఇబ్బందిగా ఉందని దాతలు సహాయం చేయాలని తల్లి చిట్టెమ్మ వేడుకుంటున్నారు. ఈ విషయం కుటుంబ సభ్యులు మా నేస్తం ట్రస్ట్ దృష్టికి తీసుకురావడంతో ఈ రోజు వారి వద్దకు వెళ్ళి నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున రూ 10,000/– ఆర్థిక సహాయం ను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామకొండా రెడ్డి ,వైస్ చైర్మన్ చింత అంకిరెడ్డి, సెక్రటరీ ఇండ్ల వెంకట రాజేష్,గౌరవ సలహాదారులు బత్తుల రామకొండా రెడ్డి మాజీ సొసైటీ డైరెక్టర్,సంకా సురేష్ ,సభ్యులు డి బాలనారాయణ రెడ్డి, గ్రామస్థులు పల్లశీటి రమేష్, శనగా మల్లేష్, బర్ల బాబు, శనగా బాబు పాల్గొన్నారు.

# ఎన్నికల సిబ్బందికి రెండో విడత శిక్షణ

భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి ఫిబ్రవరి 7.మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా పిఓ (ప్రిసైడింగ్ ఆఫీసర్లు), ఏపివోలు (అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు) కు సంబంధించిన రెండో విడత శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ఐడిఓసి కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియను పూర్తి పారదర్శకతతో, నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత పిఓలు, ఏపివోలపై ఉందని పేర్కొన్నారు. పోలింగ్ రోజున ఎదురయ్యే పరిస్థితులు, ఓటింగ్ యంత్రాల నిర్వహణ, పోలింగ్ కేంద్రాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, ఎన్నికల నిబంధనలపై అధికారులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సక్రమంగా పోలింగ్ నిర్వహించాలని, ఎలాంటి చిన్నపాటి పొరపాట్లు కూడా జరగకుండా అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని ఆమె సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జోనా, మాస్టర్ ట్రైనర్లు, పిఓలు, ఏపివోలు తదితరులు పాల్గొన్నారు.



# డబుల్ ఓటింగ్ కార్డుల తొలగింపు ప్రక్రియ కొనసాగుతోంది



పినపాక, ఫిబ్రవరి 07, ప్రజాదర్బార్: ఒకే ఓటర్‌కు రెండు చోట్ల ఓటింగ్ కార్డులు ఉన్నట్లయితే వాటిలో ఒక కార్డును తొలగిస్తున్నామని తాసిల్దార్ గోపాల కృష్ణ, కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు తెలిపారు. శనివారం పినపాక మండల తాసిల్దార్ కార్యాలయంలో ఈ ప్రక్రియను కొనసాగిస్తున్నట్లు స్పష్టం చేశారు. కలెక్టర్, ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు డబుల్ ఓటింగ్ కార్డుల గుర్తింపు, తొలగింపు చర్యలు చేపట్టామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు నమోదు అయి ఉంటే, ఆ వివరాలు సంబంధిత అధికారిక సైట్‌లో అందుబాటులోకి వస్తున్నాయని చెప్పారు. ఆ వివరాల ఆధారంగా సంబంధిత ఓటర్లకు ఫోన్ ద్వారా సమాచారం అందించి, వారి సమ్మతితో ఒక ఓటును మాత్రమే కొనసాగించి, మిగిలిన ఓటును తొలగిస్తున్నట్లు వివరించారు. ఈ ప్రక్రియ వల్ల ఓటర్ల జాబితా మరింత పారదర్శకంగా మారుతుందని, ఎన్నికల నిర్వహణలో గందరగోళం తగ్గుతుందని అధికారులు పేర్కొన్నారు. ఓటర్లు తమ వివరాలను పరిశీలించుకుని, ఏవైనా పొరపాట్లు ఉంటే వెంటనే తాసిల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలని అధికారులు సూచించారు.

# తెర్లుమద్దిలో వారసంత ప్రారంభం

ముస్తాబాద్,ఫిబ్రవరి 07 ( ప్రజా దర్బార్ )రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామంలో శనివారం రోజున గ్రామ వారసంత (అంగడి)ను గ్రామ సర్పంచ్ దుర్గమ్మ అలాగే పాలకవర్గ సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొని సంతను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ,గ్రామ ప్రజలకు అవసరమైన అన్ని రకాల కూరగాయలు, పండ్లు, ఇతర నిత్యావసర వస్తువులు ఇకపై గ్రామంలోనే అందుబాటులో ఉంటాయని తెలిపారు. దీని ద్వారా ప్రజలకు సమయం, ఖర్చు ఆదా అవుతుందని అన్నారు. అలాగే చుట్టుపక్కల గ్రామాల రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను గ్రామ సంతకు తీసుకువచ్చి విక్రయించుకునే అవకాశం కల్పించబడిందని పేర్కొన్నారు. వారసంత ప్రారంభం గ్రామ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, రైతులు--వినియోగదారుల మధ్య నేరుగా లావాదేవీలకు దోహదపడుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. గ్రామ ప్రజలతో పాటు పరిసర గ్రామాలు ప్రజలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,ప్ర చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధి దిశగా తీసుకున్న ఈ నిర్ణయం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని గ్రామ పెద్దలు తెలిపారు.

# ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

## గంట నాగయ్య ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి




తుంగతుర్తి (ప్రజాదర్బార్)శ్రమశక్తి, నీతి పేరుతో దేశ కార్మిక వర్గ శ్రమశక్తిని కారు చౌకగా పెట్టుబడుదారులకు, కార్పొరేట్లకు మల్టీనేషన్ కంపెనీలు కొల్లగొట్టడానికి మోదీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను రూపొందించారని ఇది కార్మిక వర్గానికి తీవ్ర వ్యతిరేకమైనవని ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి రాజారాం, టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు గొడ్డలి నర్సయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు లు అన్నారు.గురువారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో కార్మిక సంఘాల సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం దశల వారి ఆందోళన కార్యక్రమాల గురించి చర్చించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా కుదించి కార్మిక హక్కులను హరించే విధంగా మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని అన్నారు. బిజెపి ప్రభుత్వానికి కోడ్ లు తప్ప కార్మిక చట్టాలు ఇష్టం ఉండదని అన్నారు. లేబర్ కోడ్ లలో రాసిన ప్రకటిత అంశాలు ఎలా ఉన్నా సారాంశంలో ఒక వర్గానికి మరో వర్గం కట్టుబడి ఉండాలని బిజెపి కోరుకుంటుందని ఇవే అంశాలు దీనిలో పొందుపరిచారని ఆన్నారు. కోడ్ ల వలన కార్మికుల బతుకులు ఉజ్వలంగా ఉంటున్నాయని, ఆత్మ నిర్భర్ లో భాగంగా కొత్త హక్కులు కల్పిస్తున్నామని చెప్పడం పచ్చి బూటకమని, చట్టాల స్థానంలో కొడ్ లు తేవడం అంటే కార్మికుల చేతులకు సంకెళ్ళ వేయడమేనని అన్నారు. కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకోవడం యాజమాన్యాలతో బేర సారలు చేసుకోవడం, సమ్మె చేసుకునే హక్కు,పని గంటలు పెంచి కార్మిక వర్గం పై భారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 15000 వేలు వేతనం పొందే కార్మికులు,కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో పనిచేసే కార్మికులు కార్మికులుగా గుర్తించబడరని అన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్కీమ్ వర్కర్ల ను ఉద్యోగులుగా ట్రీట్ చేస్తూ కార్మిక చట్టాలు వీరికి వర్తించకుండా దూరం చేయనున్నారని విమర్శించారు. వేతనాల పెంపు యాజమాన్యాల దయాదాక్షణలపై ఆధారపడే విధంగా దీనిలో చేర్చారని దుయ్యబట్టారు. కార్మికులు ఎన్నో ఏళ్ల నుండి పోరాటం చేసి సాధించుకున్న హక్కులను ,చట్టాలను కాలరాస్తున్నారని లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు కోటా రామస్వామి,పాల్వాయి పున్నయ్య,మనోజ్,నర్సయ్య, టి యు సి ఐ నాయకులు మామిడి సుధాకర్,గుండగాని వెంకన్న, నాగమల్లు తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజు హుస్నాబాద్ లో భారీగా నామినేషన్లు..!





హుస్నాబాద్ ప్రజా దర్బార్ హుస్నాబాద్ మున్సిపాలిటీ-మున్సిపల్ రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా రెండో రోజు భారీగా నామినేషన్లు దాఖలయ్యా యి మొత్తం 26 నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు నామినేషన్ వేసిన వారి వివరాలు గోనెల మధుకర్ - 12 వ వార్డ్ బిఆర్ఎస్, మంజుల చిత్తారి -15 వ వార్డ్ టిఆర్ఎస్,వైద్యం కిరణ్ ప్రసాద్ - 16 వ వార్డ్ కాంగ్రెస్,పచ్చిమట్ల రవీందర్ 11వ వార్డు బీఎస్పీ, రాజ్ కుమార్ అబ్బరబోయిన- 5 వ వార్డ్ బిజెపి, భూక్య లక్ష్మణ్ సింగ్ 6వ వార్డ్ టిఆర్ఎస్, కూతాటి స్వప్న 1 వ వార్డ్ టిఆర్ఎస్ బూరుగు లత - 2 వ వార్డ్ కాంగ్రెస్ తోట స్వరూప 1 వ వార్డ్ బిజెపి బూర వెంకన్న - 4 వ వార్డ్ బిఆర్ఎస్ పి.సంపత్ కుమార్ -11 వ వార్డ్ బి ఆర్ ఎస్ పి.వర ప్రసాద్ - 11 వ వార్డ్ కాంగ్రెస్ మేకల వికాస్ యాదవ్ 20 వ వార్డ్ టిఆర్ఎస్ బండి పుష్ప 19 వ వార్డ్ టిఆర్ఎస్ భాషవేని లక్ష్మీ 1 వ వార్డ్ ఇండిపెండెంట్ గడిపె శోభ - 10 వ వార్డ్ - ఇండిపెండెంట్ ఐలేని అనిత - 18 వ వార్డ్ కాంగ్రెస్ లక్కిరెడ్డి తిరుమల 3 వ వార్డ్ బిజెపి గందె చిరంజీవి - 13 వ వార్డ్ టిఆర్ఎస్, బత్తుల శంకర్ బాబు -9 వ వార్డ్ బిజెపి, రజిత కొండ -3 వ వార్డ్ - కాంగ్రెస్,రాజు బొలిశెట్టి-5 వ వార్డ్ - కాంగ్రెస్,చిత్తారి పద్మ 7వ వార్డ్ కాంగ్రెస్,సావుల మంజుల 10వ వార్డ్ కాంగ్రెస్, నెమలికొండ లత 8వ వార్డు టిఆర్ఎస్, వేల్పుల కళ్యాణి 8 వ వార్డ్ బిజెపి తరపున నామినేషన్లు దాఖలు చేశారు శుక్రవారంతో నామినేషన్ల పర్వం ముగుస్తున్నందున భారీ సంఖ్యలో హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలో నామినేషన్లు దాఖలయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# అక్కరకు కాని సంక్షేమ పథకాలు

మెదక్, : రెండు విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మెజార్టీ సీట్లను హస్తగతం చేసుకున్నామని అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు పైకి చెబుతున్నా, అంతర్గతంగా మాత్రం ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ పోరులో బీఆర్ఎస్ గ్రాఫ్ అనూహ్యంగా పెరగడం, రెండు వేలకు పైగా సర్పంచ్ స్థానాలు గెలుచుకోవడంతో కాంగ్రెస్ నాయకుల్లో అంతర్మథనం మొదలైంది. అనుకున్న లక్ష్యానికి ఎందుకు చేరుకోలేపోయామనే అంశంపై కాంగ్రెస్ పార్టీ దృష్టి సారించిందిడీసీసీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, క్షేత్రస్థాయిలోకి వెళ్లి సీరియస్‌గా పనిచేయలేదని.. అసంతృప్తులను, అసమ్మతిని బుజ్జగించి దారిలోకి తీసుకురావడంలో డీసీసీ అధ్యక్షులతో పాటు ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ ఇన్‌చార్జ్‌లు, మండల పార్టీనాయకులువిఫలమయ్యారనే విమర్శ లు వినిపిస్తున్నాయి. రెబల్స్‌ను బుజ్జగించి.. పోటీ నుంచి తప్పించుకు ఒడా వదిలేయడం వల్లే పంచాయతీ పోరులో అనుకున్న లక్ష్యం సాధించలేకపోయామనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ పరిస్థితి వల్లే ఓట్లు బాగా చీలి బీఆర్ఎస్, బీజేపీ లాభపడ్డాయి అని అంటున్నా రు.

# మాతృశక్తి...

ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన శిఖరం ఎవరెస్టును రెండుసార్లు అధిరోహి ంచిన భారత మహిళ సంతోష్ యాదవ్‌ను తమ వ్యవస్థాపక దినోత్సవా నికి ఆహ్వానించి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్) ఒక కొత్త చర్చకు తెరతీసింది. అసలు మహిళలపై ఆరెస్సెస్ వైఖరి మారుతోందా అనే ప్రశ్న కూడా ఉత్పన్నం అవుతోంది. సంఘ్ పరివార్ నిబంధనల ప్రకారం, కేవలం "హిందూ పురుషులు"లు మాత్రమే ఆరెస్సెస్‌లో సభ్యులు కాగలరు. మహిళలకు ఇక్కడ ప్రత్యేక విభాగం ఉంది. దసరా రోజు ప్రసంగానికి ముందుగా ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ దుర్గాదేవి పూజ చేశారు. ఆరెస్సెస్‌లో ఉదయం నిర్వహించే "శాఖ" మినహా.. మిగతా పనులన్నింటిలోనూ పురుషుల్లానే మహిళలు కూడా పాలుపంచుకుంటారని ఆ ఆరోజు ఆయన చెప్పారు. ఇప్పుడు తాజాగా సంతోష్ యాదవ్‌తో ఆయన వేదిక పంచుకొని మహిళలపై తమ వైఖరి మారుతోందని చెప్పే చర్చను మరో అడుగు ముందుకు తీసుకెళ్లారు. అంతేకాదు.. అంతటా శాంతి, పవిత్రతలు నెలకొనేలా చూడటంలో స్త్రీ శక్తికి ప్రాధాన్యం ఇవ్వడం అనివార్యం"అని కూడా ఆయన అన్నారు. మహిళల గురించి చర్చ వచ్చిన ప్రతిసారీ "రాష్ట్ర సేవిక సమితి" పేరును ఆరెస్సెస్ ముందుకు తీసుకొస్తుంది. సంఘ్‌లో ఇది మహిళల విభాగం. అయితే, దీని పేరు పెద్దగా వినిపించదు. నిజానికి సేవిక సమితిని కూడా ఆరెస్సెస్ అనే పిలుస్తారు. దీన్ని కూడా ప్రధాన ఆరెస్సెస్‌లానే విజయ దశమి రోజు కేశవ్ బలిరామ్ హెగ్డేవార్ మొద లుపెట్టారు. సంఘ్‌లో పురుషాధిపత్యంపై చాలా చర్చ జరుగుతుంటోంది. ఈ వైఖరిని మార్చే ప్రయత్నాల్లో భాగంగానే ప్రస్తుతం సంతోష్ యాదవ్‌ను ఆహ్వానించినట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇదివరకు కూడా కాంగ్రెస్ నాయకురాలు రాజ్‌కుమారి అమృత్ కౌర్, మాజీ ఎంపీ అనుసూ య బాయి కాలే ఇలా మరికొంత మంది ప్రముఖులను కూడా ఇదివరకు ఆరెస్సెస్ ఇలా ఆహ్వానించింది. భారత సంప్రదాయంలో స్త్రీ, పురుషులను ఒకరికొకరు తోడు-నీడగా మోహన్ భాగవత్ చెబుతుంటారు. "విదేశీ దండయాత్రల వల్ల ఈ సంప్రదాయం పూర్తిగా దెబ్బతింది. అయితే, పూజించడం లేదంటే రెండో తరగతి పౌరులుగా వంటగదికే పరిమితం చేయడం లాంటివి ఎక్కువయ్యాయి. నేడు మళ్లీ మాతృశక్తికి సాధికారత కల్పించాలి. ఉద్యోగం, కుటుంబం, ప్రజాజీవనం ఇలా అన్నింటిలోనూ వారికి సగ భాగం ఇవ్వాలి"అని ఆయన చెప్పారు. ఇటీవల సమాజంలోని భిన్న వర్గాలకు చెందిన ప్రతినిధులతో ఆరెస్సెస్ చర్చలు మొదలుపెట్టింది. సామాజిక సమస్యలు, కుల వివక్ష లాంటి అంశాలపై ఇమామ్ షాహిబ్‌తో మాట్లాడేందుకు మోహన్ భాగవత్ ముస్లింల ప్రార్థనా స్థలానికి కూడా వెళ్లారు. దీంతో ఆరెస్సెస్ వైఖరిలో మార్పు వస్తోందనే చర్చ ఎక్కువైం ది. సమాజంలో తమపై పడిన ముద్రను చెరిపేసుకోవడానికి భారతీయ జనతా పార్టీ (బీజేపీ)కి రాజకీయ లబ్ధి చేకూర్చేందుకు నేడు సంఘ్ తీవ్రంగా ప్రయత్నిస్తోందని రాజకీయ విమర్శకులు అంటున్నారు. అయితే, మహిళల విషయంలో గత మూడు దశాబ్దాలుగా ఆరెస్సెస్ వైఖరి మా రుతూ వస్తోందని సంఘ్ మద్దతుదారులు అంటున్నారు. మీరు ప్రసంగంలో భాగవత్ వాడిన పదాలను జాగ్రత్తగా చూడండి అన్నారు. మోహన్ భాగవత్ తన ప్రసంగంలో మహిళల గురించి మాట్లాడేటప్పుడు పదేపదే "మాతృ-శక్తి" అనే పదాన్ని ఉపయోగిస్తూ కనిపించారు. ముఖ్యంగా మహిళల జీవితంలో "మాతృత్వం" అనే అంశానికి ఆరెస్సెస్ ఎక్కువ ప్రాధాన్యాన్ని ఇస్తుంటుంది.

# త్వరలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభం కానున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ : మంత్రి తుమ్మల





సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 07 (ప్రజాదర్బార్):రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డితో కలిసి సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలోని ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల చివరిలో గాని వచ్చే నెల మొదటి వారంలో గాని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ప్రారంభించేందుకు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని పరిశీలించామని, చిన్నచిన్న పనులు మరియు క్లీనింగ్ తప్ప దాదాపు పనులు పూర్తయ్యాయని అన్నారు. నాలుగు మెగావాట్ల కెపాసిటీ గల ఆయిల్ ఫామ్ పిప్పితో కూడిన వ్యర్థాలతో విద్యుత్ జనరేషన్ చేసే ప్లాంట్ కూడా పూర్తవుతుందన్నారు.

పనులు మొత్తం పూర్తికాగానే ఫ్యాక్టరీ ప్రారంభించడానికి ముఖ్యమంత్రి సమయం కోరుతానని తెలిపారు. ఫ్యాక్టరీలోనే మూడు రోజులపాటు రైతు మేళా నిర్వహించి, ఆయిల్ ఫామ్ పంటలకు సంబంధించిన స్టాళ్లను ఏర్పాటు చేసి వ్యవసాయ యాంత్రికరణ, అదునాతన వ్యవసాయ పద్ధతులపై ప్రదర్శన మరియు శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులచే రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 120 మెట్రిక్ టన్నుల వరకు గెలలను ప్రాసెస్ చేసే అవకాశం ఉన్న ఈ ఫ్యాక్టరీ ఉత్తర తెలంగాణకు వరప్రదాయంగా మారుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పండిన ఆయిల్ ఫామ్ పంటను ఇక్కడ ప్రాసెస్ చేసే కెపాసిటీ ఈ ఫ్యాక్టరీకి ఉందని పేర్కొన్నారు. ఆరోజు ఆయిల్ ఫామ్ గెల ఒక మెట్రిక్ టన్నుకు 12,000 రూపాయలు మాత్రమే ఉండే ఇప్పుడు 24,456 రూపాయలుగా పెరిగిందని, మన రాష్ట్రంలో నిర్ణయించే ఆయిల్ ఫామ్ గెలల ధరనే దక్షిణ భారత దేశంలో అమలవుతుందన్నారు. రాష్ట్రంలో మూడు, నాలుగు సంవత్సరాల నుండి ఆల్ఫా మొక్కలను పెట్టడం జరిగింది అవి కోతకు రాగానే ఫ్యాక్టరీ అందుబాటులో ఉండాలని వేగంగా నిర్మించడం జరిగింది. సిద్దిపేట జిల్లాలో 14 నుండి 15 వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట సాగు అవుతుందని, రైతులకు ఎలాంటి నష్టం కలగజేయని ఆయిల్ ఫామ్ పంటను పండించేందుకు ముందుకు రావాలన్నారు. అనంతరం ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ ఎకరాకి లక్ష రూపాయల పైన ఆదాయం వచ్చే ఏకైక పంట ఆయిల్ ఫామ్ అని, దేశంలోనే అత్యాధునిక టెక్నాలజీతో నిర్మించిన ఫ్యాక్టరీ ఇదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ డైరెక్టర్ మరియు ఆయిల్ ఫెడ్ ఎండి యాస్మిన్ భాష, ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా ఉద్యానవన అధికారి సువర్ణ, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, ఆయిల్ ఫెడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ పదవ తరగతి పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి

భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 7 ప్రజా దర్బార్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేప ట్టిన మిషన్ పదవ తరగతి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి శనివారం తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యా శాఖ అధికారి నాగలక్ష్మి మాట్లాడుతూ,తెలం గాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యా ర్థుల ప్రతిభను వెలికి తీయడానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన “మిషన్ పదవ తర గతి” కార్యక్రమం అభినందనీయమని తెలిపారు. చదువుతోనే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందని,ప్రతిభావ ంతులైన విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు గొప్ప ప్రోత్సాహాన్ని అందిస్తాయని అన్నారు. మన జిల్లాలోని 111 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థు లకు ఈ కార్యక్రమం ద్వారా అవకాశం లభి స్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ. 2.2 కోట్ల నగదు బహుమతులను విద్యార్థులకు అందజే యను న్నట్లు వివరించారు. ఇందులో భాగంగా మొదటి స్థానాన్ని సాధించిన విద్యార్థికి రూ. 5 లక్షలు, రెండవ స్థానానికి రూ. 3 లక్షలు, ప్రతి జిల్లా టాప రేకు రూ. 2 లక్షలు, రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల టాపర్లకు రూ. 1 లక్ష చొప్పున, అలాగే 612 మండలాల టాపర్లకు రూ. 10 వేల చొప్పున నగదు బహుమతులు అందజేయ ను న్నట్లు తెలిపారు. ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ 2026 మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షలకు హాజరౌతున్న విద్యార్థులకు మాత్రమే వర్తిస్తుం దని స్పష్టం చేశారు. ప్రభుత్వంతో పాటు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి సంస్థలు విద్యారంగానికి తోడ్పడటం అభినందనీయమని ,విద్యార్థులు ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈడీఎం సైదేశ్వర రావు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూ




## శ్రీలక్ష్మీ గణపతి ఆలయానికి దాతల విరాళం

అల్వాల్, ఫిబ్రవరి 07 (ప్రజాదర్బార్): దాతల సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆనంద్ నగర్ లక్ష్మీ గణపతి ఆలయ నిర్వాహకులు, ఆదర్శ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిబాబు తెలిపారు. శనివారం అల్వాల్ పట్టణంలోని ఆనందరావు నగర్ లోని శ్రీలక్ష్మీ గణపతి ఆలయానికి మూలధన నిమిత్తం బ్రహ్మశ్రీ అనప్పిండి రాంబాబు, శ్రీమతి సత్యకళ దంపతులు రూ. 1,01,016 విరాళం సమర్పించారు. ఈ సందర్భంగా వారు స్వామి వారిని దర్శించుకున్నారు. వారి వదాన్యతకు ఆలయ కమిటీ, ఆదర్శ వెల్ఫేర్ అసిసియేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేసింది. స్వామివారి ఆశీస్సులతో దాతల కుటుంబానికి సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# శిర్డీ మెగా కిచెన్.. ముచ్చట్లు ఎన్నో!





**ప్రతిరోజూ సుమారు యాభైవేలమందికి భోజనం పెట్టే మహా సంస్థానమిది. అతి పెద్ద వంటిళ్ల జాబితాలో ఒకటిగానూ ప్రసిద్ధి. భారీ పాత్రల్లో కమ్మని వంటకాల్ని వండి వార్చే వంటవాళ్లు ఒకవైపూ, ఆ ప్రసాదాన్ని భక్తులకు అంతే ప్రేమగా వడ్డించే సేవకులు మరోవైపూ కనిపిస్తారిక్కడ. 'ఆకలితో ఉన్నవారికి పట్టెడు అన్నం పెడితే, నన్ను సేవించినట్లే' అన్న బాబా మాటలకు రూపమిస్తూ, ఉదయం నుంచి రాత్రివరకూ ఏ సమయంలో వచ్చినా కాదూ లేదూ అనకుండా భోజనం పెట్టే ఆ అతి పెద్ద అన్నసత్రమే శిర్డీలోని 'మహా ప్రసాదాలయ'.**

శిర్డీ సాయిబాబా... వీధివీధీ తిరిగి భిక్షాటన చేసి, దాతలు ఇచ్చిన బియ్యం, సరకుల్ని ఓ పెద్ద గుండిగలో వేసి స్వయంగా వండి నిరుపేదలకూ, మూగజీవాలకూ కడుపు నింపిన కరుణామయుడు. బాబా అప్పుడు ప్రారంభించిన ఆ అన్నదాన కార్యక్రమాన్ని నేటికీ కొనసాగిస్తూ... ఆ సాయినాథుడి దర్శనార్థం వచ్చే వేలమంది భక్తులకు కమ్మని భోజనాన్ని పెట్టేందుకు ప్రారంభించిందే 'సాయిబాబా ప్రసాదాలయ'. శిర్డీలోని ఈ అన్నసత్రం దేశంలోని మెగా కిచెన్‌లలో ఒకటి కావడం గమనార్హం. పూర్తిగా సోలార్ విద్యుత్తుతో పనిచేసే ఈ వంటింటి నిర్మాణం, ఇక్కడ వండే వంటకాలు, రోజూ ఆ ప్రసాదాన్ని స్వీకరించే భక్తుల సంఖ్య, అదనంగా నిర్వహించే అన్నదానం... ఇలా, ప్రతిదీ ఆసక్తికరమే.

శిర్డీ సంస్థానం... ఆ సాయినాథుడు స్వయంగా నడయాడి, మహాసమాధి పొందిన పరమ పవిత్రమైన ప్రదేశం. ఆయన ఇప్పుడు లేకపోయినా – గర్భాలయంలో బాబా విగ్రహంతోపాటు, సాయి సమాధినీ, అప్పట్లో బాబా వెలిగించిన ధునినీ, వేపచెట్టునీ దర్శించుకుని పునీతులవుతారు భక్తులు. ఆ తర్వాత వాళ్ల అడుగులు ప్రసాదాలయవైపు పడతాయి. బాబా సన్నిధి నుంచి కేవలం అరకిలోమీటరు దూరంలో ఉండే ఈ అన్నసత్రం ముందు– వంటచేస్తున్న బాబా భారీ విగ్రహం ఆశ్చర్యపరుస్తుంది. అది దాటుకుని లోపలికి వెళ్లే భక్తులకు ప్రసాదాలయ స్వాగతం పలుకుతుంది. ఒక అంతస్తుతో ఉండే ఈ అన్నసత్రంలో సుమారు అయిదువేలమంది ఒకేసారి కూర్చుని భోజనం చేయొచ్చు. అంటే... గ్రౌండ్‌ఫ్లోరులో మూడువేలఅయిదువందల మంది కూర్చునేలా విశాలమైన హాలూ, పై అంతస్తులో వెయ్యిమంది చొప్పున భక్తులు భోజనం చేసేలా మరో రెండు హాళ్లూ ఉంటాయి. ఇంచుమించు ఏడున్నర ఎకరాల్లో ఉండే ఈ భారీ ప్రసాదాలయాన్ని దాదాపు ఇరవై ఏళ్లక్రితం నిర్మించారు. పూర్తిగా సోలారు విద్యుత్తుతో పనిచేసేలా ఈ కిచెన్ పైకప్పు పైన డెబ్భైమూడు సోలారు ప్యానెళ్లు కనిపిస్తాయి. ఇవి సూర్యరశ్మిని గ్రహిం చి, విద్యుత్తును ఆవిరి రూపంలో అందిస్తాయి. అలా వచ్చే ఆవిరితోనే ప్రతిరోజూ క్వింటాళ్లకొద్దీ ఆహారపదార్థాలు చాలా తక్కువ సమయంలో పూర్తవుతాయి. వేడివేడి ఆవిరి తీవ్రత వల్ల వందకిలోల అన్నం.. కేవలం పది నిమిషాల్లో తయారవుతుంది. వంట ఒకటే కాకుండా కూరగాయల్ని కడిగేందుకూ వందలకొద్దీ చపాతీల తయారీకీ, వంటచేసిన భారీ పాత్రల్ని శుభ్రం చేసేందుకూ... ఇలా వంటశాలలోని ప్రతి పనికీ ఈ సోలారు విద్యుత్తునే ఉపయోగిస్తారిక్కడ.

**పరిశుభ్రతకు ప్రాధాన్యం :** ప్రత్యేక సందర్భాల్లో డెబ్భైవేల నుంచి లక్షమంది దాకా... సాధారణ సమ యాల్లో రోజుకు దాదాపు యాభై వేలమంది వరకూ భోజనం చేసే ఈ ప్రసాదాలయలో అర్ధరాత్రి ఒంటిగంట నుంచే వం టవాళ్లు వంటలు చేయడం మొదలుపెడతారు. మొదట అల్పాహారాన్నీ, ఆ తర్వాత భోజనాన్నీ సిద్ధం చేస్తారు. అల్పాహారాన్ని ప్యాకెట్ల రూపంలో ఉదయం తొమ్మిది గంటలవరకూ అందిస్తే... భోజనాన్ని మాత్రం ఉదయం నుంచి రాత్రి తొమ్మిదిన్నర గంటలవరకూ పెడతారు. భోజనంలో ఒక స్వీటు, చపాతీ, అన్నం, పప్పు, రెండురకాల కూరలూ ఉంటాయి. ఇవన్నీ తయారుచేసేందుకు పది నుంచి పన్నెండు మంది వంటవాళ్లూ, ఆ పదార్థాలను వడ్డించేందుకు వందలాది సేవకులూ అందుబాటులో ఉంటారు. డైనింగ్‌హాలులో అందరితో కాకుండా ఓ కుటుంబం లేదా అయిదారుగురు స్నేహితులు కలిసి విడిగా తినాలనుకునేవారు మొదటి అంతస్తులో ఉండే హాళ్లకు వెళ్లొచ్చు. అయితే ఇందుకోసం కౌంటరులో యాభైరూపాయల టోకెన్‌ను తీసుకోవాల్సి ఉంటుంది. అక్కడ, రెస్టరంట్లలో మాదిరి వడ్డిస్తారన్నమాట. ఇక, ఈ మెగా కిచెన్‌లో ఓ వైపు నిరంతరం పప్పులు ఉడుకుతుంటే, మరోవైపు కూరలు తయారవుతాయి. అదే సమయంలో యంత్రాలు చపాతీ పిండిని కలిపితే వలంటీర్లు చపాతీలను చేస్తుంటారు. రైస్ బాయిలర్లలో అన్నం వేడివేడిగా తయారవుతుంటుంది. వీటన్నింటితో కిచెన్ హడావుడిగా కనిపించినా... భక్తులు ఎప్పుడు వచ్చినా భోజనం వడ్డించేందుకు వలంటీర్లు సిద్ధంగా ఉంటారు. అయినప్పటికీ డైనింగ్‌హాలుతోపాటు కిచెన్ సైతం అప్పుడే తెరిచారా అన్నట్లుగా ఎంతో పరిశుభ్రంగా కనిపించడం గమనార్హం. అన్నింటికీ మించి, పదార్థాలను ఎప్పుడు ఎన్నిసార్లు తయారుచేసినా కూడా రుచిలో ఏ మాత్రం తేడా ఉండదట. ఈ వంటలన్నీ చేసేందుకు ఉపయోగించే నిత్యావసరాల మోతాదు వందలకేజీల్లో ఉంటుంది. ఉదాహరణకు రోజూ చపాతీలకోసం దాదాపు 350 కిలోల గోధుమపిండిని ఉపయోగిస్తారు. దాంతోపాటు 250 కిలోల బియ్యం, 70 కిలోల పప్పులు, 80 కిలోల వరకూ ఇతర దినుసులు, వంద లీటర్ల నూనె... వాడతారు. అదే ప్రత్యేక సందర్భాల్లో అయితే... ఇలా, ప్రతిదీ ఆసక్తికరమే. శిర్డీ సంస్థానం... ఆ సాయినాథుడు స్వయంగా నడయాడి, మహాసమాధి పొందిన పరమ పవిత్రమైన ప్రదేశం. ఆయన ఇప్పుడు లేకపోయినా – గర్భాలయంలో బాబా విగ్రహంతోపాటు, సాయి సమాధినీ, అప్పట్లో బాబా వెలిగించిన ధునినీ, వేపచెట్టునీ దర్శించుకుని పునీతులవుతారు భక్తులు. ఆ తర్వాత వాళ్ల అడుగులు ప్రసాదాలయవైపు పడతాయి. బాబా సన్నిధి నుంచి కేవలం అరకిలోమీటరు దూరంలో ఉండే ఈ అన్నసత్రం ముందు– వంటచేస్తున్న బాబా భారీ విగ్రహం ఆశ్చర్యపరుస్తుంది. అది దాటుకుని లోపలికి వెళ్లే భక్తులకు ప్రసాదాలయ స్వాగతం పలుకుతుంది. ఒఆ సరకుల సంఖ్య రెట్టింపు అవుతుందని చెబుతారు ప్రసాదాలయ నిర్వాహకులు.

**ప్రసాదాన్ని పంపిస్తారు కూడా... :** ఆలయాల్లో ఏర్పాటు చేసిన అన్నసత్రాలు సాధారణంగా అక్కడికి వచ్చే భక్తులకు మాత్రమే భోజనాన్ని ఉచితంగా పెడతాయి. కానీ, శిర్డీలో మాత్రం... ఆ సేవ కేవలం భక్తులకు మాత్రమే పరిమితం కాదు. ఎలాగంటే... శిర్డీలో స్థానికంగా ఉండే సాయినాథ్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకుంటున్న రోగులకూ, వాళ్లతో వచ్చే సహాయకులకూ ఈ ప్రసాదం వెళ్తుంది. అలాగే దగ్గర్లో ఉన్న ద్వారకామాయి వృద్ధాశ్రమానికీ, సంత్‌ధ్యానేశ్వర్‌పాఠశాల, సబ్ కా మాలిక్ స్కూల్లో చదువుకుంటున్న విద్యార్థులకూ ఆహారాన్ని అందిస్తారు. ఇక్కడ అంధులకూ, బధిరులకూ ప్రత్యేకంగా బాబలేశ్వర్ పేరుతో ఓ పాఠశాల ఉంటుంది. అక్కడికీ ప్రతిరోజూ భోజనాన్ని పంపిస్తారు ప్రసాదాలయ నిర్వాహకులు. వీటన్నింటికోసం రోజూ అదనంగా మూడువేలకు పైగా భోజనాల్ని తయారుచేస్తారట. ఈ కార్యక్రమాలన్నీ సజావుగా సాగేందుకు అవసరమైన నిధుల్ని సాయిసంస్థాన్‌కు వచ్చే హుండీనుంచీ, దాతలు ఇచ్చే డబ్బునుంచీ ఉపయోగిస్తారు. సూటిగా చెప్పాలంటే – ఏడాదికి దాదాపు మూడుకోట్ల రూపాయలకు పైగా ఈ అన్నదానానికి ఖర్చు అవుతుందట.

**ఆసక్తికరమే..:** ఈ వంటశాల పూర్తిగా సోలారు విద్యుత్తుతో ఆటోమేటిక్‌గా పనిచేయడం వల్ల... ఒకప్పటితో పోలిస్తే ఇప్పుడు చమురు వినియోగం దాదాపు ఎనభైశాతం వరకూ తగ్గిందని అంటారు నిర్వాహకులు. ఇందువల్ల ఒక రోజులో దాదాపు రెండువందల కేజీల గ్యాస్ వినియోగం ఆదా అవుతోందట. ఈ మెగాకిచెన్‌పైన అమర్చిన సోలార్‌ప్యానెళ్లు పొద్దుతిరుగుడు పువ్వు మాదిరి పనిచేస్తాయి. అంటే.... భానుడి తీరును బట్టి ఉదయం తూర్పు, ఆ తర్వాత దక్షిణం క్రమంగా పశ్చిమంవైపు ఈ ప్యానెళ్లు తిరుగుతాయి. ఒకవేళ ఎప్పుడైనా ఎండ రాకపోయినా కూడా ఇక్కడ అమర్చిన పైపుల్లో ఆవిరి నిల్వ ఉండటంతోపాటు వాటికి అనుసంధానమైన గ్యాస్ సిలిండర్లతో ఈ కిచెన్ ఎలాంటి ఆటంకం లేకుండా నడుస్తుంది. ఈ కిచెన్‌పైన సోలార్‌ప్యానెళ్లను ఏర్పాటు చేసేందుకు దాదాపు ఏడాది సమయం పట్టిందట. ఒక్కో ప్యానెల్ బరువు సుమారు అయిదువందల కిలోలవరకూ ఉంటుంది. ప్రసాదా లయ కిచెన్‌లో పన్నెండుమంది వంటవాళ్లు కాకుండా ప్రతిరోజూ అదనంగా అయిదారువందల మంది వలంటీర్లు రెండు షిఫ్టుల్లో సేవలందిస్తారు. ఇది పూర్తిగా సోలారు విద్యుత్తుతో తయారవడం వల్ల... సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో ఈ కిచెన్‌కు ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులు కూడా వచ్చాయి. ఈ వంటశాలలో పాటించే పరిశుభ్రత, ఆహారపదార్థాల నాణ్యత కారణంగా ఈ కిచెన్‌కు ఐఎస్ఓ గుర్తింపు కూడా వచ్చింది. భోజనాన్ని ఉచితంగా పెట్టినా, టిఫిన్‌కు మాత్రం అయిదురూపాయలు వసూలు చేస్తుంది ట్రస్టు. ఈ టిఫిన్‌ను కూడా రోజుకు అయిదువేలమందికి తయారుచేస్తారు.

# మా గ్రామానికి బ్రిడ్జిలను నిర్మించండి సారు

**- ఆదమరిస్తే చాలు మనుషులైనా, పశువులైన ప్రాణాలు గల్లంతే -వర్షాకాలం వస్తే చాలు గ్రామాల మధ్య రాకపోకలు బంద్- ఉన్నతాధికారులు జోక్యం చేసుకొనైనా మా గ్రామానికి బ్రిడ్జిని నిర్మించండి**

అన్నపురెడ్డిపల్లి,ఫిబ్రవరి 7,(ప్రజాదర్బార్),వర్షాకాలం వస్తే చాలు మా గ్రామాలకు,గ్రామాలకు మధ్య సంబంధాలు తెగిపోయి రాకపోకలు బంద్ అవుతాయని,అలానే అత్యవసర పరిస్థితుల్లో సైతం తాము నానా ఇబ్బందులు పడవలసి వస్తుందని,గట్టి వర్షాలు వచ్చినప్పుడు పశువుల సైతం అనేకమార్లు కొట్టుకోని పోయి ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు ఉన్నాయని,మనుషులు కూడా ఏ మాత్రం ఆదమరచినా ప్రాణాలు గల్లంతేనని బిఆర్ఎస్అన్నపురెడ్డిపల్లి మండల నాయకులు అచ్చన రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారినా కనబడని గ్రామాల అభివృద్ధి: ప్రభుత్వాలు వస్తూ ఉన్నాయి, పోతూ ఉన్నాయి తప్ప మారుమూల గ్రామాల్లో మాత్రం కొన్ని సమస్యలు అలానే పట్టి పీడిస్తున్నాయని,సుమారు వంద సంవత్సరాల చరిత్ర కలిగిన గ్రామాల్లో అబ్బుగూడెం ఒకటని,ఈ గ్రామానికి ఒక వైపు రాజాపురం,ఒక వైపు కట్టుగూడెం గ్రామాలు ఉండగా వర్షాకాలంలో ఆ గ్రామాలకి వెళ్లాలంటే వర్షం వస్తే వాగులు పొంగి ప్రవహించడంతో ఒక్కోసారి రెండు మూడు రోజులు కూడా ఆ గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో



రాజాపురం అబ్బుగూడెం గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయగా,కాంట్రాక్టర్ పని ప్రారంభించి అలసత్వంతో వదిలేయడంతో మళ్లీ ఎప్పటి పరిస్థితే నెలకొంది ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నైనా ఈ బ్రిడ్జి లు రెండు నిర్మించి గ్రామానికి ఉన్న ప్రధాన సమస్య తీరుస్తారేమో అని గ్రామ ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కూడా ఏ రాజకీయ నాయకులు కానీ అధికారులు కానీ పట్టించుకున్న దాఖలాలు లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ప్రభుత్వాలు ఎన్ని వచ్చినా మా బతుకులు మాత్రం మారటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే,జిల్లా ఉన్న అధికారులు పట్టించుకోని నిధులు మంజూరు చేసి,బ్రిడ్జిలను నిర్మించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పెరటి కోళ్ల పెంపకం గ్రామీణ కుటుంబాల అదనపు ఆదాయం :జిల్లా కలెక్టర్



భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 7 ప్రజాదర్బార్ పెరటి కోళ్ల పెంపకం ద్వారా గ్రామీణ కుటుం బాలకు తక్కువ పెట్టుబడితో అదనపు ఆదా య సమకూరుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ ఎస్సీ కాలనీలో గ్రామీణ కుటుంబాల జీవనోపాధి స్థాయి మెరుగుదల లక్ష్యంగా నిర్వ హించిన పెరటి కోళ్ల పంపిణీ కార్యక్రమాన్ని శని వారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,పెరటి కోళ్ల పెంపకం ద్వారా కుటుంబ అవసరాలకు సరిప డా ఆదాయం లభించడంతో పాటు పోషక విలు వలు గల ఆహారం కూడా అందుబా టులోకి వస్తుందని తెలిపారు. లబ్ధిదారులు కోళ్లను శ్రద్ధ తో, సరైన సంరక్షణతో పెంచుతూ ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 50 యూనిట్లను గాను,50 మంది మహిళా లబ్ధి దారులకు ఒక్కొక్కరికి 20 చొప్పున కోడి పిల్లల ను పంపిణీ చేశారు. అదేవిధంగా ప్రతి లబ్ధి దా రులకి 10 కిలోల కోళ్ల దాణాతో పాటు అవస రమైన ఫీడర్లు కూడా అందజేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంక టేశ్వర్లు మాట్లాడుతూ,పెరటి కోళ్ల పెంపకంలో పాటించాల్సిన ప్రాథమిక అంశాలు, కోళ్లకు అందించాల్సిన ఆహారం, నివాస ఏర్పాట్లు, వ్యాధుల నివారణ, టీకాల నిర్వహణ తదితర అంశాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ఎన్ఎంఆర్ఐ, హైదరాబాద్‌కు చెందిన సీనియర్ సైంటిస్ట్ డా. యోగేష్ దదేకర్ మాట్లాడుతూ పెరటి కోళ్ల పెంపకం ద్వారా కుటుంబ ఆర్థిక స్థితి బలోపేతం అవుతుందని వివరించారు. ఐడీఓ గట్టుమల్ల డా. కపిల్ శర్మ పెరటి కోళ్ల పెంపకాన్ని దీర్ఘకాలిక జీవనోపాధిగా అభివృద్ధి చేసుకునే విధానాలపై విలువైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో రామవరం పశు వైద్యులు డాక్టర్ ఆనందరావు, సంబంధిత శాఖల అధి కారులు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, గ్రామ స్తులు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.



## బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా

చిట్యాల ఫిబ్రవరి 07 (ప్రజాదర్బార్)చిట్యాల పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుండ్లపల్లి వెంకన్న పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా జర్నలిజం వృత్తికి రాజకీయం కొంత సమస్యగా మారుతుండటంతో రాజీనామా చేస్తున్నానని తెలిపారు. మా యొక్క యువశక్తి యువజన సంఘం అభీష్టం మేరకు పనిచేస్తానని తెలిపారు.

## చిన్న వయసులోనే భద్రత అవగాహన అవసరం: శశిపాల్ రెడ్డి

చేవెళ్ల, ఫిబ్రవరి 07(ప్రజాదర్బార్):చేవెళ్లలోని సంస్కృతి స్కూల్‌లో శనివారం షీ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు 'గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్'పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిన్న వయసులోనే పిల్లలకు భద్రతపై సరైన అవగాహన కల్పించడం ఎంతో అవసరమని సంస్కృతి స్కూల్ కరస్పాండెంట్ శశిపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా షీ టీమ్ పోలీసులు విద్యార్థులకు వ్యక్తిగత భద్రత, అనుమానాస్పద పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులకు వెంటనే సమాచారం ఇవ్వాల్సిన అవసరం వంటి అంశాలపై వివరించారు. మంచి స్పర్శ, చెడు స్పర్శ మధ్య తేడా, అపరిచితులపై అప్రమత్తంగా ఉండడం, అత్యవసర సమయంలో డయల్ చేయాల్సిన హెల్ప్‌లైన్ నంబర్ల గురించి కూడా అవగాహన కల్పించారు. విద్యార్థులు భయపడకుండా తమ సమస్యలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఇటువంటి కార్యక్రమాలు పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెంచడంతో పాటు భద్రతపై జాగ్రత్తలను అలవరచుతాయని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్తక సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవోకు సన్మానం

పినపాక, ఫిబ్రవరి 07, ప్రజాదర్బార్: పినపాక మండలం ఈ-బయ్యారం వర్తక సంఘం ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వరరావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని వర్తక సంఘం అధ్యక్షులు గుండు సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, గతంలో ఎంపీవోగా పనిచేసినప్పటి నుంచే గ్రామాల అభివృద్ధికి ఆయన చురుకైన సహకారం అందించారని, ప్రస్తుతం ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించడం ఆనందకరమని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం ఈ-బయ్యారం క్రాస్‌రోడ్ల వద్ద ఉన్న సమస్యలను ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా క్రాస్‌రోడ్ ప్రాంతంలో ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా మారిన బాత్రూం సమస్యను పరిష్కరించాలని, అలాగే ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం నాయకులు భాస్కర్ రెడ్డి, మోహన్ రావు, లక్ష్మణ్, గీదా సాయి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన చిలుక నగర్ డివిజన్ పరిధిలో లక్ష్మీ స్టార్చ్ కంపెనీ/చెరువు పక్కన భూమి

## పక్కనే ఉన్న చెరువును సుందరీకరించి అభివృద్ధి చేసిన మాజీ మంత్రి దేవేందర్ గౌడ్ -అత్యంత విలువైన రెండున్నర ఎకరాల భూమి పై కన్నేసి ఆక్రమించాలని చూస్తున్న భూ బకాసురులు -పార్కు నిర్మించి ప్రజలకు ఉపయోగపడే విధంగా చూడాలని కోరుకుంటున్న స్థానిక ప్రజలు





(ప్రజాదర్బార్/ఉప్పల్) అది ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని చిలుక నగర్ డివిజన్. చిలుక నగర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీ స్టార్చ్ కంపెనీ సమీపంలో ఉన్న పెద్ద చెరువు పక్కన ఉన్న రెండున్నర ఎకరాల ప్రభుత్వ భూమి (ఖాళీ స్థలం). దానిని కబ్జా చేయాలని చూస్తున్న రియల్ స్టర్లు. అయితే పక్కనే ఉన్న పెద్ద చెరువును తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆనాటి మంత్రి దేవేందర్ గౌడ్ దీనిపై శ్రద్ధ చూపి చెరువును సుందరీకరించి అభివృద్ధి చేశారు. చెరువు పక్కనే ఉన్న రెండున్నర ఎకరాల భూమిపై ఎంతోమంది కన్ను వేసి కబ్జాబ్ చేయాలని చూస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఈ ప్రాంతం ఖాళీ స్థలం ఉండడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు మందుబాబులు ఇక్కడ మందు తాగుతూ వచ్చి పోయే వారికి ఇబ్బందులు కలిగిస్తుండగా మరోవైపు చీకటి పనులు కూడా జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా ఖాళీగా ఉన్న స్థలాన్ని కొంతమంది అక్రమంగా గుడిసెలు నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. గతంలో కూడా ఇలాగే అక్రమంగా గుడిసెలు నిర్మించేందుకు ప్రయత్నిస్తే మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ నాయకులు ఉద్యమం చేపట్టి ప్రభుత్వ స్థలాన్ని రక్షించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ స్థలం ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలోకి వెళ్లకుండా యువత పక్కదారి పట్టకుండా నిరోధించాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. సీనియర్ సిటిజెన్లకు విశ్రాంతి, ప్రజలకు వినోదం, క్రీడల అభివృద్ధి కోసం ఈ స్థలాన్ని పార్క్ మరియు క్రీడా ప్రాంగణంగా అభివృద్ధి చేయాలని కోరుతూ పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ కు స్థానిక ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేసినట్లు కూడా సమాచారం. ఈ దిశగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. నీటిపారుదల, రెవిన్యూ శాఖ, హైడ్రా, జిహెచ్ఎంసి విభాగాలు సమన్వయంతో ఆలోచించి కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని ప్రజా అవసరానికి మార్చి అత్యధిక జనసాంద్రత కలిగిన చిలుకానగర్ ప్రాంతానికి ఉద్యానవనం, క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని స్థానిక బిజెపి నాయకులు కోరుతున్నారు. అధికారులు స్పందించకుంటే ఉద్యమం తప్పదు.. స్థానిక బిజెపి నాయకులు కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టి ప్రజాప్రయోగానికి అనుగుణంగా ఒక పార్కును అలాగే క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు బిజెపి నాయకులు కోరుతున్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. స్థానిక బిజెపి నాయకుల స్థల పరిశీలన... స్థానిక బిజెపి నాయకులు చిలు క నగర్ లో ఉన్న ఈ ప్రభుత్వ భూమిని శుక్రవారం పరిశీలించారు. స్థానిక యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి బిజెపి నాయకులు దేశాన్ని బాలచందర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమి అయిన ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తిరుపతి సత్యనారాయణ, న్యాయవాది ఆలే నరేందర్, షామీర్పేట చంద్రయ్య, విద్యాసాగర్, ఓర్సు శేఖర్, భవానంద్, ముత్యాల కృష్ణారెడ్డి, సదాశివరెడ్డి, రమేష్, కార్తీక్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## నిజామీయా టీ. బీ. కళాశాల చీఫ్ మెడికల్ అధికారిగా జనవరి 31న పదవీ విరమణ పొందిన డాక్టర్ ఎంఏ ఫయీమ్ కు జిల్లా కేంద్రంలో ఘన సన్మానం

(ప్రజాదర్బార్/ మహబూబునగర్)నిజామీయ టీ.బి. కళాశాల చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా జనవరి 31న పదవీ విరమణ పొందిన డాక్టర్ ఎం.ఏ.ఫహీం కు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఆయుర్వేద వైద్య కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ జిల్లా వైద్య అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ ఎం. చంద్రశేఖర్, డాక్టర్ రూత్, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ సురేష్ చౌహాన్ ల ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. 17 ఏళ్లు సుదీర్ఘ సేవలు అందించి చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా పదవీ విరమణ పొందారని కొని ఆడారు. కార్యక్రమంలో వైద్యాధికారులు, స్థానికులు సిబ్బంది పాల్గొన్నారు.



## రెండవ సాధారణ మునిసిపల్ ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ -శనివారం మున్సిపల్ ఎన్నికల్లో జోనల్ అధికారులగా నియమితులైన వారికి శిక్షణ

(ప్రజాదర్బార్/ మహబూబునగర్)రెండవ సాధారణ మునిసిపల్ ఎన్నికలు సజావుగా నిర్వహించాలని స్థానిక సంస్థల కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. మున్సిపల్ ఎన్నికలలో జోనల్ అధికారులుగా నియమితులైన ఉద్యోగులకు శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా సాగేందుకు జోనల్ అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలని, సిబ్బందికి కావలసిన అన్ని సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, సి ఎం ఓ సుధాకర్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్ లు బాలు యాదవ్, నాగరాజు పాల్గొన్నారు.



# ఉద్యమ స్ఫూర్తి నిలబెట్టే ఆత్మగౌరవ సభ

### జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమకారుల సమ్మేళనం -- తెలంగాణ ఉద్యమకారులకు గౌరవార్థం ప్రత్యేక కార్యక్రమం

కార్యక్రమంచేవెళ్ల, ఫిబ్రవరి 06 (ప్రజాదర్బార్): ఈ నెల 12న తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవాన్ని చాటిచెప్పే లక్ష్యంతో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యమకారుల ఆత్మగౌరవ సభ శనివారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లి ఆర్టీసీ కల్యాణ మండపంలో జరగనుందని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యమకారులు, జాగృతి నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం ప్రతినిధులు, యువజన సభ్యులు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాధనలో ఉద్యమకారులు చేసిన త్యాగాలు, సేవలను స్మరించుకుంటూ వారి ఆత్మగౌరవాన్ని కాపాడే దిశగా ఈ సభను నిర్వహిస్తున్నామని చెప్పారు. సభలో తెలంగాణ ఆత్మగౌరవం, రాష్ట్ర అభివృద్ధి, ఉద్యమ స్ఫూర్తి కొనసాగింపుపై చర్చలు జరగనున్నాయని ఆయన తెలిపారు. రంగారెడ్డి జిల్లా నుంచి భారీగా తరలివచ్చి ఉద్యమకారులకు ఐక్యతను చాటాలని అయన కోరారు.



# అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ఉచిత బయోమెట్రిక్ అప్డేట్ లను వెంటనే పూర్తి చేయాలి

### జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించిన కలెక్టర్ విజయేంద్ర బోయి - జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఆధార్ అప్డేషన్ అంశంపై శనివారం కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్ష నిర్వహణ

(ప్రజాదర్బార్/ మహబూబునగర్)అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ఉచిత బయోమెట్రిక్ అప్డేట్ లను త్వరితగతిన పూర్తి చేయాలని పాఠశాల విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశించారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న ఆధార్ నమోదు బయోమెట్రిక్ అప్డేషన్ అంశాలపై జిల్లా కలెక్టర్ విజయేంద్ర భోయి అధ్యక్షతన శనివారం కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ (డి.ఎల్.ఏ.ఎం.సి) సమావేశం నిర్వహించారు. పాఠశాల విద్యాశాఖకు సంబంధించిన విద్యార్థుల ఆధార్ కవరేజ్ అలాగే మ్యాండేటరీ బయోమెట్రిక్ అప్డేట్(ఎం.బి.యు) పై ప్రత్యేకంగా కలెక్టర్ సమీక్షించారు. అనాధ, ఆశ్రయం గృహాల్లో ఉన్న ప్రతి పిల్లవాడికి ప్రత్యేక డ్రైవ్ ద్వారా ఆధార్ నమోదు పూర్తి చేయాలని సూచించారు.0 నుండి 6 సంవత్సరాల పిల్లల్లో ప్రధానంగా జనన ధ్రువీకరణ పత్రం లేకపోవడం కారణంగా నమోదు జరగలేదని జనన ధ్రువపత్రాలు జారీ చేసే శాఖలు వేగవంతం చేయడంతో పాటు సర్టిఫికెట్ తీసుకునే సమయంలోనే ఆధార్ నమోదు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. 18 సంవత్సరాల పైబడిన వారి ఆధార్ ధ్రువీకరణ కేసులు రెవెన్యూ శాఖలో పెండింగ్లో ఉన్నట్లు గమనించి, తహసిల్దార్ లు రాష్ట్ర ధ్రువీకరణ పోర్టల్ లో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఈ క్రింది అంశాలపై కూడా చర్చించారు. సాంఘిక సంక్షేమం, మైనారిటీ శాఖల ఉపకార వేతనాలలో ఆధార్ సమస్యలు - పి వి టి జి సముదాయాల ఆధార నమోదు - ట్రాన్స్ జెండర్ వ్యక్తుల కొత్త నమోదు, జెండర్ అప్డేట్ -100 సంవత్సరాలు పైబడిన వారి ఆధార్ ధ్రువీకరణ. ప్రభుత్వ పథకాలు, పరీక్షలు అలాగే ఇతర సేవల సమయంలో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ప్రతి పౌరుడు తన ఆధార్ నమోదు అలాగే అప్డేట్ పూర్తి చేసుకోవాలని జిల్లా ప్రజలకు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జిల్లావ్యాప్తంగా నిర్వహించే ప్రత్యేక శిబిరాలు, సమీప ఆధార్ కేంద్రాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లాలో ప్రస్తుతం మీసేవ, సి.ఎస్.సి, పోస్టల్, బ్యాంకులు, పాఠశాల విద్యాశాఖల ద్వారా వివిధ మండలాలలో కలిపి మొత్తం 118 ఆధార్ నమోదు/అప్డేట్ కేంద్రాలు పని చేస్తున్నట్టు సమీక్షలో అధికారులు కలెక్టర్కు వివరించారు. తహసిల్దార్ కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాలు, వీ.హెచ్.సి.లు, ప్రభుత్వ కార్యాలయాలలో ఉన్న శాశ్వత నమోదు కేంద్రాల పనితీరును సమావేశంలో సమీక్షించారు. ప్రస్తుతం పని చేయని కేంద్రాలను తక్షణం ప్రారంభించేందుకు సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే అడ్డాకుల, భూత్పూరు, మూసాపేట, మహబూబ్ నగర్ రూరల్, మహమ్మదాబాద్, కౌకుంట్ల మండలాలలో కొత్త శాశ్వత ఆధార్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, తెలంగాణ ఆధార్ ప్రాజెక్టు అధికారి నరేష్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిని జరీనా బేగం, సిపిఓ రవీందర్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ చంద్రశేఖర్, పోలీస్, పోస్టల్, ఎస్సీ,ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఈ నెల 9న మేకనైజేడు ఇన్ ఫ్యాక్టరీ రెజిమెంట్ బృందం మహబూబునగర్ జిల్లా కేంద్రానికి రాక

(ప్రజాదర్బార్/ మహబూబునగర్)మేకనైజడ్ ఇన్ఫెంటరీ రెజిమెంట్ బృందం ఈ నెల 9 న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సైనిక సంక్షేమ కార్యాలయానికి రానున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిధిలోని మాజీ సైనికులు, మాజీ సైనికుల కుటుంబాలు ఎదుర్కొంటున్న పెన్షన్, తదితర సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పరిధిలోని మాజీ సైనికులు, సైనిక కుటుంబాలకు చెందిన వితంతువులు ఈనెల తొమ్మిదిన జిల్లా సైనిక సంక్షేమ శాఖ కార్యాలయానికి వచ్చి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి తెలిపారు.

## ఈ నెల 9న నిరుద్యోగ యువకులకు జాబ్ మేళా

(ప్రజాదర్బార్/మహబూబునగర్)ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిధిలోని నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో మెట్టుగడ్డ పిల్లలమర్రి రోడ్ లో గల ప్రభుత్వ బాలికల ఐటిఐ కళాశాలలో ఈనెల 9 న, ఉదయం 10 గంటలకు జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించబడుతుందని ప్రభుత్వ బాలికల ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో అప్రెంటిస్ కోసం ఎంపికైన యువతి యువకులకు అప్రెంటిస్ సమయంలో స్కాలర్షిప్ ఇవ్వబడుతుందని తెలిపారు. ఆసక్తి అర్హత కలిగిన యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ మేళకు హాజరు కావాలనుకున్న ఐటిఐ ఉత్తీర్ణులైన యువతీ యువకులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం https://apprenticeship India. org అనే వెబ్సైట్ లేదా 8374250330/9848466028 నెంబర్లకు సంప్రదించాలని ఆయన తెలిపారు.

## అంబేద్కర్ ఐడియాలజీ మిషన్ ఆధ్వర్యంలో ఘనంగా రమాబాయి జయంతి

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7 (ప్రజాదర్బార్ ) నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర త్యాగాల తల్లి అమ్మ రమాబాయి అంబేద్కర్ గారి జయంతిని,అంబేద్కర్ ఐడియాలజీ మిషన్ వ్యవస్థాపకులు టీచర్ పెద్ద మద్దిలేటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఐతీ,దీ= అంబేద్కర్ గారి మరియు అమ్మ రమాబాయి గారి త్యాగాలు మరువలేనివి వారి త్యాగాల మూలంగానే ఈ సమాజం సమ సమాజంగా రూపు దిద్దుకున్నది .అని వారన్నారు వారి త్యాగాల గురించి చెప్పడంలో సందేహం లేదు అట్లాంటి మహనీయుల ఆశయాలను కొనసాగించాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందని వారన్నారు నాయకులు విజయ్ కుమార్, రాములు, చంద్రయ్య,కృష్ణయ్య,ఈశ్వర్, సుబ్బయ్య,మూర్తి బాలరాజు శ్రీనివాసులు నరేష్ పరమేష్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం రవాణా అడ్డుకున్న సిరిసిల్ల పట్టణ పోలీసులు

సిరిసిల్లటౌన్ , ఫిబ్రవరి 7, ప్రజాదర్బార్: రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని సిరిసిల్ల పట్టణ పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటనలో రూ.19,008/- విలువ గల 17.28 లీటర్ల మద్యం, ఒక ద్విచక్ర వాహనం, ఒక స్మార్ట్ ఫోన్ను స్వాధీనం చేసుకొని నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ వివరాలను సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ గారు శుక్రవారం మీడియాకు వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు మద్యం, ఇతర విలువైన వస్తువులు తరలిస్తున్నారనే సమాచారంతో సిరిసిల్లలోని సుభాష్ నగర్ ప్రాంతంలో విస్తృత తనిఖీలు నిర్వహించామని తెలిపారు. ఈ తనిఖీలలో భాగంగా రాచమల్లు రాము అనే వ్యక్తి తన మోటార్ సైకిల్పై రూ.19,008/- విలువ గల రాయల్ స్టాగ్ విస్కీ 180 ఎంఎల్ మద్యం సీసాలు (96) తీసుకొని 5వ వార్డు ఓటర్లకు పంపిణీ చేయడానికి వెళ్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. విచారణలో ఈ మద్యం సీసాలు 5వ వార్డులో బి ఆర్ ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న దార్నం అరుణ తరఫున, ఆమె భర్త దార్నం లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు తీసుకెళుతున్నట్లు నిందితుడు వెల్లడించినట్లు ఇన్స్పెక్టర్ కృష్ణ గారు తెలిపారు. పంచుల సమక్షంలో మద్యం సీసాలు, మోటార్ సైకిల్ను స్వాధీనం చేసుకొని నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు చెప్పారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం అందితే వెంటనే పోలీస్ స్టేషన్కు తెలియజేయాలని ఇన్స్పెక్టర్ కృష్ణ గారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిందితుల వివరాలు:- దార్నం అరుణ,దార్నం లక్ష్మీనారాయణ, సుభాష్ నగర్, సిరిసిల్ల.- దార్నం లక్ష్మీనారాయణ, సుభాష్ నగర్, సిరిసిల్ల.- మల్లికార్జున వైన్స్, పాత బస్టాండ్, సిరిసిల్ల.-రాచమల్లు రాము, దేవదాస్, వయసు 26 సంవత్సరాలు, సుభాష్ నగర్, సిరిసిల్ల.- స్వాధీనం చేసుకున్న వస్తువులు: రాయల్



# అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ఉచిత బయోమెట్రిక్ అప్డేట్ లను వెంటనే పూర్తి చేయాలి

### - జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించిన కలెక్టర్ విజయేంద్ర బోయి - జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఆధార్ అప్డేషన్ అంశంపై శనివారం కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్ష నిర్వహణ

(ప్రజాదర్బార్/ మహబూబునగర్) అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ఉచిత బయోమెట్రిక్ అప్డేట్ లను త్వరితగతిన పూర్తి చేయాలని పాఠశాల విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశించారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న ఆధార్ నమోదు బయోమెట్రిక్ అప్డేషన్ అంశాలపై జిల్లా కలెక్టర్ విజయేంద్ర భోయి అధ్యక్షతన శనివారం కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ (డి.ఎల్.ఏ.ఎం.సి) సమావేశం నిర్వహించారు. పాఠశాల విద్యాశాఖకు సంబంధించిన విద్యార్థుల ఆధార్ కవరేజ్ అలాగే మ్యాండేటరీ బయోమెట్రిక్ అప్డేట్(ఎం.బి.యు) పై ప్రత్యేకంగా కలెక్టర్ సమీక్షించారు. అనాధ, ఆశ్రయం గృహాల్లో ఉన్న ప్రతి పిల్లవాడికి ప్రత్యేక డ్రైవ్ ద్వారా ఆధార్ నమోదు పూర్తి చేయాలని సూచించారు. 0 నుండి 6 సంవత్సరాల పిల్లల్లో ప్రధానంగా జనన ధ్రువీకరణ పత్రం లేకపోవడం కారణంగా నమోదు జరగలేదని జనన ధ్రువపత్రాలు జారీ చేసే శాఖలు వేగవంతం చేయడంతో పాటు సర్టిఫికెట్ తీసుకునే సమయంలోనే ఆధార్ నమోదు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. 18 సంవత్సరాల పైబడిన వారి ఆధార్ ధ్రువీకరణ కేసులు రెవెన్యూ శాఖలో పెండింగ్లో ఉన్నట్లు గమనించి, తహసిల్దార్ లు రాష్ట్ర ధ్రువీకరణ పోర్టల్ లో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఈ క్రింది అంశాలపై కూడా చర్చించారు. సాంఘిక సంక్షేమం, మైనారిటీ శాఖల ఉపకార వేతనాలలో ఆధార్ సమస్యలు పి వి టి జి (జూఘ్స్త్ర) సముదాయాల ఆధార నమోదు ట్రాన్స్ జెండర్ వ్యక్తుల కొత్త నమోదు, జెండర్ అప్డేట్ 100 సంవత్సరాలు పైబడిన వారి ఆధార్ ధ్రువీకరణ. ప్రభుత్వ పథకాలు, పరీక్షలు అలాగే ఇతర సేవల సమయంలో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ప్రతి పౌరుడు తన ఆధార్ నమోదు అలాగే అప్డేట్ పూర్తి చేసుకోవాలని జిల్లా ప్రజలకు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జిల్లావ్యాప్తంగా నిర్వహించే ప్రత్యేక శిబిరాలు, సమీప ఆధార్ కేంద్రాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లాలో ప్రస్తుతం మీసేవ, సి.ఎస్.సి, పోస్టల్, బ్యాంకులు, పాఠశాల విద్యాశాఖల ద్వారా వివిధ మండలాలలో కలిపి మొత్తం 118



ఆధార్ నమోదు/అప్డేట్ కేంద్రాలు పని చేస్తున్నట్లు సమీక్షలో అధికారులు కలెక్టర్కు వివరించారు. తహసిల్దార్ కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాలు, పీ.హెచ్.సి.లు, ప్రభుత్వ కార్యాలయాల లో ఉన్న శాశ్వత నమోదు కేంద్రాల పనితీరును సమావేశంలో సమీక్షించారు. ప్రస్తుతం పని చేయని కేంద్రాలను తక్షణం ప్రారంభించేందుకు సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే అడ్డాకుల, భూతప్పూరు, మూసాపేట, మహబూబ్ నగర్ రూరల్, మహమ్మదాబాద్, కౌకుంట్ల మండలాలలో కొత్త శాశ్వత ఆధార్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, తెలంగాణ ఆధార్ ప్రాజెక్టు అధికారి నరేష్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిని జరీనా బేగం, సిపిఓ రవీందర్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ చంద్రశేఖర్, పోలీస్, పోస్టల్, ఎస్సీ,ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణతతో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రణాళికతో ముందుకు సాగాలి

### - జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి -జిల్లాలోని అన్ని మండలాల విద్యాధికారులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో శనివారం సమీక్ష నిర్వహించిన కలెక్టర్

(ప్రజాదర్బార్/ మహబూబునగర్)పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రణాళికతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి సూచించారు. జిల్లాలోని అన్ని మండలాల విద్యాధికారులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తో కలిసి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పాఠశాలలలో చదువుతున్న ప్రతి పదవ తరగతి విద్యార్థి తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో 100% ఫలితాలు సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సంబంధిత సబ్జెక్ట్ ఉపాధ్యాయులు పాఠశాల వారీగా, సబ్జెక్టు వారీగా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఈ నెలరోజుల పాటు ఏ విధమైన ప్రణాళికతో ముందుకు సాగుతారో వివరాలతో నివేదిక సిద్ధం చేయాలని, దానికి అనుగుణంగా చర్యలు అమలు చేయాలని సూచించారు. పదవ తరగతి ఉత్తీర్ణత కాకపోతే విద్యార్థుల భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని, అందువల్ల ప్రతి పాఠశాలలోని ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు బాధ్యతగా కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మాత్రమే కాకుండా వాటిని మించేటట్లు ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. చదువులో వెనకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, తరచూ పాఠశాలకు రాని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపేలా ప్రోత్సహించాలని సూచించారు. ముఖ్యంగా గణిత శాస్త్రం, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రం వంటి విషయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ చెప్పారు. ఎస్ ఏ..1 పరీక్షలలో తక్కువ ఉత్తీర్ణత శాతం ఉన్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ప్రశ్నిస్తూ, విద్యార్థులు ఎందుకు ఫెయిల్ అవుతున్నారనే విషయంపై చర్చించారు. విద్యార్థులు రెగ్యులర్గా తరగతులకు హాజరు కావడం లేదని అధికారులు చెప్పగా, దీనిపై స్పందించిన కలెక్టర్ పిల్లలు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా ఉపాధ్యాయులకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి నెలరోజుల పాటు వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, దూర ప్రాంతాల




నుంచి వచ్చే పదవ తరగతి విద్యార్థులకు అవసరమైతే నెల రోజులపాటు హాస్టల్ వసతి కల్పించాలని సూచించారు. విద్యార్థులకు ఏ సబ్జెక్టులు కఠినంగా ఉన్నాయో గుర్తించి సరైన ప్రణాళికతో ముందుకు సాగితే తప్పకుండా 100 శాతం ఉత్తీర్ణత సాధించవచ్చని కలెక్టర్ అన్నారు. కేజీబీవీ పాఠశాలలు ఎట్టి పరిస్థితిలోనూ 100 శాతం ఫలితాలు సాధించాలని స్పష్టం చేశారు. విద్యార్థులు రెగ్యులర్గా పాఠశాలకు వచ్చేలా గ్రామపంచాయతీ సర్పంచులు, జాతి కార్యదర్శిలు, స్వయం సహాయక సంఘాలలతో సమన్వయం చేసుకొని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని చెప్పారు. వెనకబడిన విద్యార్థులకు తగినంత ప్రాక్టీస్ మెటీరియల్ అందించి, మోడల్ పేపర్లతో సాధన చేయించాలని సూచించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారులు ప్రతి పాఠశాలలను సందర్శించి విద్యార్థుల పురోగతిని పర్యవేక్షించాలని, అలాగే ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తులు 100 శాతం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల కుల ఆదాయ ధ్రువపత్రాల కోసం తహసిల్దార్ లతో సమన్వయం చేసుకొని ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్, ఏ ఎం ఓ దుంకుడు శ్రీనివాస్, సీఎంఓ సుధాకర్ రెడ్డి, ప్లానింగ్ కోఆర్డినేటర్ ప్రశాంత్, జి సి డి ఓ అస్రా ఖాద్రి, అన్ని మండలాల విద్యాధికారులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ను తనిఖీ చేసిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్

**- స్టేషన్ లో జరుగుతున్న పునరాభివృద్ధి పనులను తనిఖీ చేసిన జీఎం -జనరల్ మేనేజర్ తో పాటు పాల్గొన్న దక్షిణ మధ్య రైల్వే సీఈఓ/ కన్స్ట్రక్షన్ ఎం. రణధీర్ రెడ్డి, సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ డాక్టర్ గోపాలకృష్ణన్, ఇతర సీనియర్ రైల్వే అధికారులు**





(ప్రజాదర్బార్/హైదరాబాద్) దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ శనివారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో జరుగుతున్న పునరాభివృద్ధి పనులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఆయనతోపాటు దక్షిణ మధ్య రైల్వే సీఈఓ/ కన్స్ట్రక్షన్ ఎం. రణధీర్ రెడ్డి, సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ డాక్టర్ గోపాలకృష్ణన్ ఇతర సీనియర్ రైల్వే అధికారులు ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. స్టేషన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను సవివరంగా సమీక్షించారు.

రైల్వే స్టేషన్ కు రెండువైపులా అనగా ప్లాట్ ఫామ్ నంబర్ 1, ప్లాట్ ఫామ్ నంబర్ టెన్ వైపున జరుగుతున్న పునరాభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, ఎస్కలేటర్లు, వెయిటింగ్ హాల్ లు, ప్లాట్ ఫామ్ ల పనుల పురోగతిని ఆయన తనిఖీ చేశారు. తర్వాత ముందుందు నిర్మించబోయే బుకింగ్ ఆఫీస్, పార్కింగ్, స్టేషన్ ప్రాంగణానికి సంబంధించిన పనులను కూడా ఆయన పరిశీలించారు. పునరాభివృద్ధి పనులకు సంబంధించిన ప్రణాళికలు అలాగే పురోగతిలో ఉన్న పనులను గురించి అధికారులు జనరల్ మేనేజర్ కు వివరించారు. ప్రాజెక్టును, ప్రయాణికుల సౌకర్యాలను సకాలంలో పూర్తి చేయడానికి పనులను వేగవంతం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. భద్రత, రక్షణను పాటిస్తూనే ప్రయాణికుల సులభమైన రాకపోకలను కల్పించడానికి తీసుకున్న సమగ్ర చర్యల గురించి కూడా సికింద్రాబాద్ డివిజన్ అధికారులు వివరించారు. ప్రధాన మౌలిక సదుపాయాల మార్పులతో కూడిన పునరాభివృద్ధి పనులు కొనసాగుతున్న సమయంలో, సమర్థవంతమైన జన సమూహ నిర్వహణ, మెరుగైన భద్రత ఆశ్చర్యలు, పటిష్టమైన ప్రయాణికుల సాహయ్య యంత్రాంగాలను అమలు చేయడం ద్వారా ప్రయాణికులకు కలిగే అసౌకర్యాన్ని కనిష్ట స్థాయికి తగ్గించాలని అధికారులను ఆదేశించారు.

## దొంగతనం జరిగిన 24 గంటల్లో

# కేసును చేదించిన పోలీసులు

**నిందితుడి అరెస్ట్, 14,35000/- రూపాయల విలువైన 85 గ్రాముల బంగారు ఆభరణాలు, 60 తులాల వెండి వస్తువులు స్వాధీనం**

(ప్రజాదర్బార్/ఉప్పల్/హైదరాబాద్) దొంగతనం జరిగిన 24 గంటల ఎవరిలో నిందితులను పట్టుకుని 14,35,000/.. రూపాయల విలువైన ఆభరణాలు స్వాధీనం చేసుకున్న సంఘటన హైదరాబాద్ మహానగరం ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళ్తే.. ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన పగటి పూట ఇంటిలో దొంగతనం కేసును పోలీసులు 24 గంటల్లోనే చేదించి నిందితుడిని అరెస్టు చేసి, అతడి వద్ద నుండి సుమారు 14,35,000/– రూపాయల విలువైన 85 గ్రాముల బంగారు ఆభరణాలు, 60 తులాల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఫిబ్రవరి 5, 2026 నాడు ఉదయం 6 గంటల నుండి 11:30 గంటల మధ్య వాసవి నగర్, రామంతపూర్ ప్రాంతానికి చెందిన గుంటి మల్లమ్మ ఇంటిలోకి గుర్తు తెలియని వ్యక్తి ప్రవేశించి అల్మారాను పగలగొట్టి 85 గ్రాముల బంగారు ఆభరణాలు, 60 తులాల వెండి ని దొంగిలించాడు. ఈ మేరకు అదే రోజు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయబడింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం నిందితుడు తల్లా రాఘవేందర్ అలియాస్ శ్రీనివాస్ గౌడ్ అలియాస్ దక్కలి రమేష్



అలియాస్ శీను (వయస్సు 36 ఏళ్లు) రామంతాపూర్ లోని వాసవి నగర్ నివాసి అని గుర్తించి ఫిబ్రవరి 6, 2026 సాయంత్రం 6 గంటలకు అతని నివాసంలో అరెస్టు చేశారు. నెయ్యిందితుడు పగటివేళ్లలో తాళం వేసిన ఇళ్లను గుర్తించి ఇనుపరాడు సహాయంతో తలుపులు, అల్మారాలు పగలగొట్టి దొంగతనాలు చేస్తుంటాడు. ఇతడు గతంలో కూడా షాబాద్, షాద్నగర్, నార్ సంగీ, అంబర్పేట ప్రాంతాలలో పిల్లల్లో దొంగతనం కేసుల్లో పాల్గొని జైలుకు వెళ్లాడు. ఈ కేసు చేదించిన వారిలో పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ఐపీఎస్ నాయకత్వంలో, ఉప్పల్ డీసీపీ కె సురేష్ కుమార్ ఐపిఎస్, డీసీపీ క్రైమ్స్ కె. గుణశేఖర్ ఐపీఎస్, అదనపు డీసీపీ ఎన్. వెంకటరమణ, ఏసిపి వై. వెంకటరెడ్డి మార్గదర్శకత్వంలో ఇనస్పెక్టర్ కె. భాస్కర్, వై. రామలింగారెడ్డి (డి ఐ ఉప్పల్), డి ఎస్ ఐ రజనీకర్, ఏఎస్ఐ మహేందర్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుళ్లు జంగయ్య, ఉప్పల్ క్రైమ్ సిబ్బంది ఈ కేసు లో కీలకపాత్ర పోషించారు.

## మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను తుంగతుర్తి లోనే కొనసాగించాలి:స్థానిక సర్పంచ్

తుంగతుర్తి (ప్రజాదర్బార్) మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను వేరే ప్రాంతానికి తరలించొద్దని డిమాండ్ చేస్తూ శనివారం అఖిలపక్షల ఆధ్వర్యంలో తెలంగాణ మైనారిటీ సంక్షేమ సంఘం అసిస్టెంట్ సెక్రెటరీ కయీూమ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తుంగతుర్తి ప్రాంతంలో సరైన వసతులు లేవనే సాకుతో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలను వేరే ప్రాంతానికి తరలిస్తామంటే ఊరుకునేలేదని హెచ్చరించారు. మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మరియు స్థానిక ఎమ్మెల్యే స్పందించి పాఠశాలకు నూతన ప్రభుత్వ భవనాన్ని మంజూరు చేయాలని సరైన వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు మల్లెపాక సాయిబాబా, తడకమళ్ళ రవికుమార్,గొపగాని రమేష్, నారాయణదాసు నాగరాజు,ఉప్పుల నాగమల్లు బొజ్జ సాయికిరణ్,సాయి కృష్ణ ,మహేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# పెంచిన బడ్జెట్ కేటాయింపులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రోత్సాహం

## - ప్రస్తుత బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండు హై స్పీడ్ రైలు క్యారిడార్లు మంజూరు -

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బడ్జెట్లో 10,134 కోట్ల రూపాయల కేటాయింపు.







(ప్రజాదర్బార్/విజయవాడ)ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత మిగిలిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి రైల్వే బడ్జెట్ లో రికార్డు స్థాయిలో కేటాయింపు జరుగుతూ వస్తోంది. 2009 నుండి 2014 వరకు, ఉమ్మడి రాష్ట్రం సంవత్సరానికి సగటున ఈ 886 కోట్ల రూపాయలు మాత్రం అందుకుంది. ఇది ఆంధ్రప్రదేశ్ అలాగే తెలంగాణ రాష్ట్రాల ఉమ్మడి బడ్జెట్. 2026..2027 ఆర్థిక సంవత్సరంలో ఈ కేటాయింపు 10,134 కోట్ల రూపాయలకు చేరి 11 రెట్లకు పెరిగింది. మెరుగైన బడ్జెట్ మద్దతు రాష్ట్రవ్యాప్తంగా ప్రాజెక్టులను వేగవంతంగా అమలు చేయడానికి, నూతన మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన ప్రణాళిక వేయడానికి వీలు కల్పించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెరుగైన బడ్జెట్ కేటాయింపు సాధారణ నిర్మాణం నుండి స్థిరమైన అలాగే లక్ష్యం అభివృద్ధి దిశవైపు మారింది. రైల్వే పెట్టుబడి అనుసంధానాన్ని విస్తరించడం, మౌలిక సదుపాయాల ను ఆధునీకరించడం, భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం, ప్రయాణికుల సౌకర్యాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించింది. 2014 తర్వాత బడ్జెట్ కేటాయింపులు మెరుగుపడటం వలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైల్వే నెట్వర్క్ వేగంగా విస్తరించడానికి ప్రత్యక్షంగా దోహదపడి 1700 కిలోమీటర్లకు చేరుకుంది. మెరుగైన నిధులు మరిన్ని ప్రాంతాలకు రైలు సౌకర్యం కల్పించడానికి సహాయపడ్డాయి. పారిశ్రామిక కార్యకలాపాలు, వ్యవసాయ కార్యకలాపా లలో వృద్ధి అలాగే ప్రాంతీయ అభివృద్ధికి ఈ బడ్జెట్ మద్దతు ఇచ్చింది. రాష్ట్రంలో రైల్వే అభివృద్ధిలో విద్యుదీకరణ ఒక ప్రధాన ప్రాధాన్యతా రంగంగా అవతరించింది. 2014 నుండి 1949 కిలోమీటర్ల రైలు మార్గాలకు విద్యుదీకరణ చేయడంతో, ఆంధ్రప్ర దేశ్ ఇప్పుడు 100 శాతం విద్యుదీకరణను సాధిం చింది అని చెప్పవచ్చు. ఈ పరివర్తన ఇంధన వేయా లను తగ్గించింది, కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరిచింది. అలాగే శుభ్రమైన, పర్యావరణహిత రైలు కార్యకలాపాలకు మద్దతు ఇచ్చింది. స్టేషన్ పునరాభివృద్ధికి కేంద్రీకృత బడ్జెట్ మద్దతు ద్వారా ప్రయాణికుల కేంద్రీకృత అభివృద్ధి బలోపేతం చేయబడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 73 రైల్వే స్టేషన్లను అమృత్ స్టేషన్ పథకం కింద ?3,418 కోట్ల రూపాయల గణనీయమైన పెట్టుబడితో పునరాభివృద్ధి చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన రైల్వే స్టేషన్లలో పునరాభివృద్ధి పనులు దశలవారీగా జరుగుతున్నాయి. బడ్జెట్ మద్దతు వలన టెండర్ ఖరారును నిర్మాణ పనులు, ముగింపు పనులను త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుంది. అధునాతన రక్షణ వ్యవస్థలలో పెట్టుబడి ద్వారా రైల్వే భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించబడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేయబడిన ఆటోమేటిక్ రైలు రక్షణ వ్యవస్థ .. కవచ్ 130 కిలోమీటర్ల మేర ఏర్పాటు చేయబడింది. ఇంకా 3137 కిలోమీటర్లకు కవచ్ 4.0 మంజూరు చేయబడింది. అయితే 2507 కిలోమీటర్లకు సంబంధించిన పనులు లేదా టెండర్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఈ చర్యలు భద్రతా ప్రమాణాలను గణనీయంగా వెలుగుపీతం చేస్తాయి. ప్రమాదాల నివారణకు అలాగే ప్రమాదాలు తగ్గడానికి సహాయ పడతాయి. 8 జతల వందే భారత్ ఎక్స్ప్రెస్ రైళ్లను 16 జిల్లాల గుండా ప్రయాణిస్తూ 23 స్టాప్ లతో ప్రవేశపెట్టడంతో ఆధునిక రైలు సేవలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైలు ప్రయాణాన్ని మరింతగా మార్చాయి. ఈ సేవలు వేగవంతమైన, సౌకర్య వంతమైన, సాంకేతికంగా అధునాతన ప్రయాణా న్ని అందిస్తూ కీలక గమ్యస్థానాలకు అనుసంధానాన్ని మెరుగుపరచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. మెరుగైన రైలు అనుసంధానం పర్యాటకానికి కూడా ప్రోత్సాహాన్నిస్తూ తిరుపతి వంటి ప్రముఖ తీర్థయాత్ర అలాగే సాంస్కృతిక కేంద్రాలకు ప్రయాణంతో సహా, భక్తులు, పర్యాటకులకు ప్రయాణాలను మరింత సౌకర్యవంతంగా చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 12 జిల్లాలను, 30 రైల్వే స్టేషన్లను కలుపుతూ 8 జతలు అమృత్ భారతి ఎక్స్ప్రెస్ రైళ్ల కార్యకలాపాలతో దూర ప్రయాణం మరింత సులభతరం చేసింది. మధ్యతరగతి కుటుంబాల అవసరాలను దృష్టిలో ఉ ంచుకుని రూపొందించిన ఈ సేవ, ఛార్జీలను అందుబాటులో ఉంచుతూనే అనుసంధానాన్ని మెరుగు పరుస్తూ రైలు ప్రయాణం సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండేలా చేస్తుంది. 2014 నుండి దాదాపు 805 పై ఓవర్లు, అండర్ పాస్ లు నిర్మించబడ్డాయి. రైల్వే క్రాసింగ్ లను గణనీయంగా తగ్గించాయి. రైలు ప్రయాణికులు, రోడ్డు వినియోగదారులకు భద్రతను మెరుగుపరిచాయి. రికార్డు స్థాయిలో బడ్జెట్ కేటాయింపులతో పాటు, రాష్ట్రం తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాజధానులను అనుసంధానించే హై స్పీడ్ రైలు క్యారిడార్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుండా ప్రయాణించేలా ప్రణాళిక రూపొందించారు. దీనిద్వారా విద్యా, సాంస్కృతి, వాణిజ్యాన్ని పంచుకోవడంతో పాటు ఈ ప్రాంతం యొక్క సామాజిక, ఆర్థిక వృద్ధికి సహాయపడుతుంది. ప్రధాన ప్రాజెక్టులలో పెట్టుబడులపై నిరంతర దృష్టి పెట్టడం వలన రాబోయే కాలంలో ఆంధ్రప్రదేశ్లో మౌలిక సదుపాయాల వృద్ధికి, మెరుగైన అనుసంధానానికి రైల్వే బడ్జెట్ పురోగతివైపు అడుగులు వేస్తూ ముందుకు నడిపించే కీలకమైన శక్తిగా ఉ ంటుందని స్పష్టం చేస్తుంది.

## లక్ష్మీపూర్ గ్రామంలో భార్యను చంపిన భర్త అరెస్ట్

జగిత్యాల, ఫిబ్రవరి07,(ప్రజాదర్బార్)జగిత్యాల జిల్లా లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ఆదరవేని మల్లయ్య తండ్రీ చిన్న కొమురయ్య , 50 సంలు ఇతనికి 25 సం. క్రితం ఉప్పరిపేట కి చెందిన సత్తవ్వ తో పెద్దల సమక్షం లో వివాహం జరిగింది.వీరికి ఒక కొడుకు, ఒక కూతురు సంతానం. కొంతకాలంగా ఆదరవేని మల్లయ్యకు తన భార్య సత్తవ్వ కి మద్య అతిగా మద్యం సేవిస్తున్నాడని, ఏమి పని చేయడం లేదని, త్రాగి వచ్చి కొడుతున్నాడని గొడవలు జరుగుతున్నాయి. గతం లో కొన్ని రోజులు సత్తవ్వ తన తల్లి గారింటికి వెళ్ళి కొన్ని సంవత్సరాలు అక్కడే ఉండి వచ్చినది. గోదవల విషయమై పెద్దల సమక్షం లో పలుమార్లు పంచాయితీలు జరిగినాయి. ఆదరవేని మల్లయ్య గతం లో మీద పోలీస్ కేసు కూడా అయినది. భార్యను కొడుతున్నానని నా పిల్లలు కూడా మల్లయ్య తో మాట్లాడడం లేదు. మల్లయ్య ప్రవర్తన నచ్చక తన భార్య గత 3 సం. ల నుండి దగ్గరికి రానివ్వడం లేదు. దాంతో భార్య సత్తవ్వ మీద కోపం పెరిగింది. ఇంట్లో తాను, తన భార్య ఇద్దరు మాత్రమే ఉండడం తో ఇదే సరయిన సమయం అని ఎలాగైనా రాత్రి తన భార్యను చంపాలని నిర్ణయించుకుని మద్య రాత్రి సుమారు 2.00 గంటల ప్రాంతం లో తన భార్య గాఢ నిద్రలో ఉన్న సమయంలో వాళ్ళ ఇంట్లో ఉన్న గొడ్డలి ని తీసుకొని తన నుదుటి మీద నరికాడు దాంతో సత్తవ్వ స్పృహ కోల్పోయింది. తర్వాత ఇంట్లో ఉన్న కూరగాయలు కోసే చాక్ తో గొంతు కోసాడు , అంతటి తో ఆగకుండా కోపంతో అదే గొడ్డలి తో పైశాచికంగా నరికి భార్య సత్తవ్వ చనిపోయిందని నిర్ధారించుకొని అక్కడి నుండి పారిపోయాడు. తర్వాత లక్ష్మీపూర్ గ్రామ శివారులో పోలీస్ వారు అరెస్ట్ చేసి కోర్టు యందు ప్రవేశపెటినారు.

